




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 267 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 3 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 267 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 3 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# కోటి మొక్కలు నాటాలి..!

## అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

- ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం
- సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతిని ధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపుని చ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాల యాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో

వివరాలు 2లో..



## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు

- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు
- తమ ఐదేళ్ల అప్పుల్లో 44% కూటమి ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే చేసిందని ఆరోపణ
- కాగ్, ఎంఓఎస్‌పీఐ గణాంకాలను ఉటంకిస్తూ ఆర్థిక నిర్వహణ వైఫల్యాలపై ధ్వజం
- ఆర్థిక లోటు, రెవెన్యూ లోటు విపరీతంగా పెరిగాయని ఆందోళన

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన

వివరాలు 2లో..

మావోయిస్టులకు భారీ షాక్...


## 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం



- ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దులో భారీ సెర్చ్ ఆపరేషన్
- విజయవంతంగా ముగిసిన ఐదు రోజుల ఉమ్మడి ఆపరేషన్
- ఎలాంటి ఎదురుకాల్పులు లేకుండానే పేలుడు పదార్థాల స్వాధీనం

వివరాలు 2లో..

## కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఆంధ్రా కానిస్టేబుల్ : పోలీసుల దాడితో పరారీ




**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ కూకట్ పల్లిలో డ్రగ్స్ దందా గుట్టు రట్టయ్యింది.. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్నవారంతా

వివరాలు 2లో..

## 4వ తేదీన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం



- ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్న విష్ణు
- టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో రౌడీలు, పోలీసుల రాజ్యమే నడుస్తోందని వైసీపీ నేత మల్లాది విష్ణు అన్నారు. అమ్మకు వందనం, ఉచిత బస్సు అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని... అందుకే ఈనెల 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసన


వివరాలు 2లో..

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- ఎలాన్ మస్క్ 'టెస్లా' తయారీ ప్లాన్‌పై కేంద్ర మంత్రి కుమారస్వామి కీలక వ్యాఖ్యలు
- కేవలం షోరూమ్‌ల ఏర్పాటుకే సుముఖంగా ఉందన్న కేంద్రమంత్రి
- ఈవీ తయారీ ప్రోత్సాహక పథకం చర్చల్లో టెస్లా భాగస్వామ్యం అంతంతమాత్రమేనని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో కార్ల ఉత్పత్తి చేపట్టేందుకు ప్రస్తుతానికి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి స్పష్టం చేశారు. అయితే, దేశీయంగా తమ అమ్మకాల

వివరాలు 2లో..




## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ముందు ఉంచనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర అధికారుల ప్రజెంటేషన్
- తెలంగాణ అభ్యంతరాలకూ సమాధానం ఇచ్చే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:**పోలవరం-బనకచర్ల నీటి తరలింపు ప్రాజెక్టును పట్టాలెక్కించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన

వివరాలు 2లో..



## బెయిల్ పై బయటకు రాగానే మరో కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపుతున్నారు

- జైల్లో ఉన్న నందిగం సురేశ్ ను పరామర్శించిన సజ్జల
- నందిగం సురేశ్ పై 12 కేసులు పెట్టారని మండిపాటు
- రెడ్ బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. రెడ్ బుక్ పేరుతో అధికార దుర్వినియో గానికి పోలీసు యంత్రాంగాన్ని వినియోగించుకుం టున్నారని మండిపడ్డారు. చట్టాల ప్రకారం పని చేయాల్సిన పోలీసులు

వివరాలు 2లో..

కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు...

## 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..




**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న సంగతి తెలిసిందే.. సోమవారం నాటికి దేశవ్యాప్తంగా 3 వేల 961 యాక్టివ్ కేసులు ఉండగా.. 28 మరణాలు నమోదైనట్లు సమాచారం. ఢిల్లీలో 294 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు కరోనా వ్యాప్తిపై కీలక వ్యాఖ్యలు చేసింది. కరోనా ఇంకా ముగియలేదని... 6 వారాల్లోగా కరోనా శాంపిల్

వివరాలు 2లో..

## కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- బీజేపీ వదిలిన బాణం కవిత అన్న మధుయాష్కీ
- మోదీ, అమిత్ షా కనుసన్నల్లో కవిత నడుస్తోందని ఆరోపణ
- కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటాయని ఆమె చేసిన ప్రకటనను ఇరు పార్టీల

వివరాలు 2లో..

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- అబద్ధాలు చెప్పడంలో రేవంత్ నెంబర్ వన్ అంటూ హరీశ్ విమర్శ
- ఎప్పుడు ఎన్నికలు పెట్టినా బీఆర్ఎస్ కు 100 సీట్లు వస్తాయని ధీమా
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్న హరీశ్

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో అగ్రగామిగా నిలిస్తే, అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రస్థానంలో ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహిళలకు రూ.21 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చేసిన వ్యాఖ్యలను నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అనంతరం

వివరాలు 2లో..



## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

- జగన్ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఉర్సా కంపెనీకి చట్ట ప్రకారమే భూములు కేటాయించామని వెల్లడి
- ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని లోకేశ్ సవాల్
- తప్పు అని తేలితే జగన్ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈనో వాడండి... కాస్త రిలీఫ్ వస్తుంది అంటూ ఎద్దేవా



**పెన్ పవర్ డెస్క్:**విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జగన్ లో ఛేంజ్.. ఇక ఛేజింగ్ మొదలుపెడతారా?

వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు.

**ఐదేళ్ల పాటు మర్చిపోయన...**

ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది.

**ఈసారి అధికారంలోకి వస్తే...**

అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%o% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తల్లో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.

### పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- మొదటి పేజీ తరువాయి

సమగ్ర ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. సుమారు రూ. 81 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు వివరాలను, దాని ద్వారా రైతులు మరియు ప్రజలకు చేకూరే ప్రయోజనాలను రాష్ట్ర అధికారులు వివరించనున్నారు.

గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి స్వయంగా వివరించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు సహా ఇతర ఉన్నతాధికారులు నేడు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్ కి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ ప్రజెంటేషన్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు కేంద్రానికి అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, ప్రజలకు కలిగే లాభనష్టాలపై స్పష్టమైన చిత్రాన్ని ఇవ్వనున్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఆర్థికంగా స్వీయ సమృద్ధి సాధించేలా ఉంటుందని, ఒక స్వయం సమృద్ధ ఆర్థిక ప్రాజెక్టుగా నిలువనుందని కూడా వివరించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి వ్యక్తమయ్యే అవకాశం ఉన్న అభ్యంతరాలకు కూడా ఈ ప్రజెంటేషన్‌లో సమాధానాలు ఇచ్చేలా ఏపీ అధికారులు సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

### కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- మొదటి పేజీ తరువాయి

నేతలు తీవ్రంగా ఖండిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. కవిత బీజేపీ వదిలిన బాణమని, ఆమె వెనుక పెద్ద వ్యూహమే ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి కవిత చేసిన సేవ ఏంటని మధుయాష్కీ సూటిగా ప్రశ్నించారు. తన అవినీతి సంపదను కాపాడుకోవడానికే కవిత 'తెలంగాణ జాగృతి' సంస్థను బలోపేతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే కవిత పనిచేస్తున్నారని, బీఆర్ఎస్‌ను బలహీనపరిచి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ ఎత్తుగడ అని ఆయన ఆరోపించారు. "తెలంగాణ రాకముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి. తెలంగాణ వచ్చాక రైతులకు సాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు బీసీ, ఎస్సీలకు నయాపైసా సాయం ఎందుకు చేయలేదు?" అని మధుయాష్కీ నిలదీశారు. బీసీల గురించి మాట్లాడుతున్న కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే జాగృతి సంస్థను బీసీల చేతిలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మధుయాష్కీ గౌడ్ తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేస్తూ, కవితను 'లేడీ మాఫియా డాన్' అంటూ అభివర్ణించారు. ఆమె చేయని దందా లేదని, పాలుపంచుకోని స్కాం లేదని ఆరోపించారు. బతుకమ్మ పేరు చెప్పి కవిత బతుకు నేర్చిందని ఎద్దేవా చేశారు. కేసుల నుంచి తప్పించుకోవడానికే కవిత బీజేపీ అందదండలు తప్పనిసరి అని, అందుకే ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. జీఎస్టీ, దొంగ నోట్ల కుంభకోణాల్లోనూ కవితకు భాగస్వామ్యం ఉందని ఆయన బాంబు పేల్చారు.కవిత నేతృత్వంలోని జాగృతి సంస్థపై సమగ్ర విచారణ జరపాలని మధుయాష్కీ గౌడ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. జాగృతి ఒక అవినీతి సంస్థగా మారిందని ఆయన ఆరోపించారు. "రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు, స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 800 కోట్ల రూపాయలు దోచుకున్నారు. జాగృతి కోసం ఫినిక్స్ వంటి సంస్థల నుంచి కవిత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు" అని ఆయన ఆక్షేపించారు. 'జై తెలంగాణ' అని పిడికిలి బిగించి, రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్ కుటుంబమేనని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఏ వ్యాపారం చేసి కవిత కోట్లాది రూపాయలు సంపాదించారో చెప్పాలని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

# మావోయిస్టులకు భారీ షాక్... 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం

ఒడిశా-ఝార్ఖండ్ సరిహద్దుల్లో మావోయిస్టులు భారీ విధ్వంసానికి పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. మావోయిస్టులు దాచిపెట్టిన సుమారు 2.5 టన్నులకు పైగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ భారీ ఆపరేషన్‌లో ఒడిశా రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఝూర్ఖండ్ ఎలైట్ జాగ్వార్ ఫోర్స్, సుందర్‌గఢ్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్) కు చెందిన భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ పేలుడు పదార్థాలను ఒక రాతి క్వారీకి తరలిస్తున్న సమయంలో మావోయిస్టులు వాటిని దోచుకున్నారన్న పక్కా సమాచారంతో ఈ ఉమ్మడి ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టారు.ఈ పేలుడు పదార్థాలు మావోయిస్టుల చేతిలో ఉంటే తీవ్ర కల్లోలం సృష్టించే ప్రమాదం ఉందని భావించిన భద్రతా దళాలు, మే 28వ తేదీన ఈ సెర్చింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఐదు రోజుల పాటు అటవీ ప్రాంతంలో జల్లెడ పట్టిన బలగాలు, చివరకు మావోయిస్టులు రహస్యంగా నిల్వ ఉంచిన 2.5 టన్నుల పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి.

అయితే, ఈ సెర్చింగ్ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు మావోయిస్టులు ఎవరూ తారసపడలేదు. దీనితో ఎటువంటి ఎదురుకాల్పులు జరగకుండానే ఈ ఆపరేషన్ ప్రశాంతంగా ముగిసింది. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను భారీ భద్రత నడుమ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు

- మొదటి పేజీ తరువాయి

రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు. అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు. లి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు.చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## కోటి మొక్కలు నాటాలి..!

- మొదటి పేజీ తరువాయి

స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## 4వ తేదీన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని వైసీపీ కార్యాలయంలో 'వెన్నుపోటు దినం' పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని విష్ణు అన్నారు. ఆస్తిపన్ను, కరెంట్ ఛార్జీలను పెంచిందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే గ్రామ సచివాలయాలను నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని చెప్పారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు.

## బెయిల్ పై బయటకు రాగానే మరో కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని విమర్శించారు. గుంటూరు జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిశోర్ లను సజ్జల పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం, అరెస్ట్ చేయించడం వంటి పనులను కూటమి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను పెద్ద సంఖ్యలో అరెస్ట్ చేసి, జైలుకు పంపించారని అన్నారు. ఆ తర్వాత వైసీపీ నేతలు, కార్యకర్తలను టార్గెట్ చేశారని మండిపడ్డారు. సామాన్యులు, జర్నలిస్టులపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారని దుయ్యబట్టారు.నందిగం సురేశ్ పై 12 కేసులు పెట్టారని... ఒకదాని తర్వాత మరో కేసు నమోదు చేయడం... బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ మళ్లీ జైలుకు పంపడం చేస్తున్నారని సజ్జల మండిపడ్డారు. ఆయన బెయిల్ పై బయటకు రాగానే మరో పీటీ వారెంట్ తో రెడీగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- మొదటి పేజీ తరువాయి

కోసం షోరూమ్‌లను ఏర్పాటు చేయడానికి మాత్రం కంపెనీ ఆసక్తి కనబరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల (ఈవీ) తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకొచ్చిన నూతన పథకం మార్గదర్శకాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో కుమారస్వామి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "టెస్లా కేవలం షోరూమ్‌లు నెలకొల్పడంపైనే దృష్టి సారించింది. భారత్‌లో కార్ల తయారీకి ఆ సంస్థ ఇష్టపడటం లేదు. ఈ దిశగా వారి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనగానీ, ఆసక్తిగానీ వ్యక్తమవలేదు" అని తెలిపారు. అంతేకాకుండా, భారత ప్రభుత్వం విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సాహక పథకంపై నిర్వహించిన చర్చల్లో కూడా టెస్లా ప్రతినిధులు భాగస్వామ్యం పరిమితంగానే ఉందని ఆయన గుర్తుచేశారు. "ఈ పథకానికి సంబంధించిన భాగస్వాములతో జరిగిన సమావేశాల్లో టెస్లా ప్రతినిధులు కేవలం తొలి విడత చర్చలకు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగిన రెండు, మూడో విడత చర్చల్లో వారు పాల్గొనలేదు" అని కుమారస్వామి పేర్కొన్నారు. కాగా, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గత ఏడాది ఏప్రిల్ నెలలో భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ కార్యకలాపాల కారణంగా ఆ పర్యటన రద్దయిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా, టెస్లా భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ట్రంప్, ఎలాన్ మస్క్‌తో కలిసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వాడుకోవాలని చూస్తోంది. సుంకాల ద్వారా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టతరంగా మారుతోంది. ఉదాహరణకు భారత్ తీసుకోండి! ఇప్పుడు మస్క్ భారత్‌లో ఫ్యాక్టరీ పెట్టడానికి సిద్ధమవుతున్నారు. అది ఆయనకు మంచిదే కావచ్చు, కానీ అమెరికా పరంగా చూస్తే ఇది చాలా అన్యాయమైన నిర్ణయం" అని వ్యాఖ్యానించారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీని కూడా ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. విద్యుత్తు కార్లపై భారత్‌లో అధిక సుంకాలు ఉన్న విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు, వీలైనంత త్వరగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరేలా కలిసి పనిచేయాలని ఆ భేటీలో నిర్ణయించినట్లు ట్రంప్ వెల్లడించారు.

ట్రంప్ ఇదే విధమైన వైఖరిని ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ విషయంలోనూ ప్రదర్శించారు. యాపిల్ భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడాన్ని ఆయన ఇష్టపడలేదు. ఒకవేళ భారత్‌లో తయారైన ఫోన్లను అమెరికాలో విక్రయించాలంటే, వాటిపై 25 శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందేనని యాపిల్ సంస్థకు ట్రంప్ గతంలో స్పష్టం చేశారు.

## కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు... 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..

- మొదటి పేజీ తరువాయి

కలెక్షన్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్ష విధానంపై నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. మహమ్మారి ఇంకా ముగియలేదని పేర్కొంది కోర్టు. దేశవ్యాప్తంగా కోవిడ్-19 కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో కోర్టు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

మే 30, 2023న జరిగిన కీలక సమావేశం ఫలితాలకు సంబంధించి ఎటువంటి అప్ డేట్ అందలేదని గుర్తించిన కోర్టు మే 28న ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఆ సమావేశంలో, కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల నుండి పాథాలజీ, బయోకెమిస్ట్రీ, హెమటాలజీ, మైక్రోబయాలజీ నిపుణులతో కూడిన నాలుగు నిపుణుల ఉపకమిటీలను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. శాంపిల్ సేకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను నిర్వచించడానికి, సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, కోవిడ్-19 శాంపిల్స్ ట్రాన్స్‌పోర్టేషన్, స్టోరేజ్ కోసం ఒక విధానాన్ని రూపొందించడం ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం.

కరోనా వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు రిపోర్ట్స్ వస్తున్నాయని.. ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొంది ఢిల్లీ కోర్టు. సంబంధిత అధికారులకు ఈ ఉత్తర్వు గురించి తెలియజేయాలని మరియు ఆరు వారాల్లోగా వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్ మోనికా అరోరాను కోర్టు ఆదేశించింది. జూలై 18, 2025న ఈ అంశంపై తదుపరి విచారణ జరగనుంది.

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- మొదటి పేజీ తరువాయి

హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు పలు ఆరోపణలు చేశారు. "రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క చెరువు అయినా తవ్వారా? రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎగ్గొట్టారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయకుండా కొంతే చేశారు" అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలను హరీశ్ రావు ఖండించారు. "కొందరు పనిగట్టుకుని బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలుస్తుందని ప్రచారం చేస్తున్నారు. మా పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు. ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుంది. ఈ విషయంపై కేసీఆర్ గారు ఇప్పటికే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. "అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా సరే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలో కొందరు అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని, వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నామని, సమయం వచ్చినప్పుడు వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అందాల పోటీల నిర్వహణ సరిగా లేదని, దీనివల్ల రాష్ట్ర పరువు పోయిందని హరీశ్ రావు ఆరోపించారు. "అందాల పోటీల నిర్వహించడం కూడా చేతకాక రాష్ట్ర ప్రతిష్ఠను మసకబార్చారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, సీబీ ఫుటేజీని బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?" అని ప్రశ్నించారు.

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. "ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది" అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.

## కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఆంధ్రా కానిస్టేబుల్ : పోలీసుల దాడితో పరారీ

- మొదటి పేజీ తరువాయి

ఏపీలోని అద్దంకికి చెందినవారని తెలుస్తోంది. ఈ కేసులో తిరుపతికి చెందిన మరో కానిస్టేబుల్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్స్ నుంచి 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్., స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతోంది.

పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ తరచూ స్మగ్లర్ల ఆగడాలకు అంతు లేకుండా పోతోంది.. శనివారం ( మే 30 ) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టుబడింది. ఒకటిన్నర కిలోల హెరాయిన్‌ను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. నగర శివారు షాద్‌నగర్‌లోని ఓ దాబాలో స్మగ్లర్ల ముఠా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్వోటీ పోలీసులు సదరు దాబాపై మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.3 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యువత జీవితాన్ని చిత్తు చేస్తోన్న మత్తు పదార్థాలు, డ్రగ్స్?ను ఉపేక్షించొద్దన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్?గా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్ స్మగ్లర్ల ఆట కట్టిస్తున్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**గిద్దలూరు పెన్ వర్ జూన్2**

గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం నాడు వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించారు. మాజీ సీఎం జగనన్న పిలుపుమేరకు జూన్ 4వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు కార్యకర్తలకు పిడతల పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానం బాలి రెడ్డి , బత్తెం ఓబులరావు, సీనియర్ నాయకులు భూమా నరసింహారెడ్డి, బుర్ర కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శంకర్ రెడ్డి, ఎం.వెంకట్రామిరెడ్డి,చోళవీడు ఎంపీటీసీ సుబ్బరాయుడు,గౌస్ ఖాన్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్ పవర్
ప్రకాశం



# ఊరిస్తున్న మేఘాలు మళ్లి ఉడికిస్తున్న ఎండలు

**కొమరోలు పెన్ పవర్ జూన్ 2**

ఉష్ణోగ్రతలు గత నాలుగు రోజులుగా మళ్ళీ రోజురోజుకు పెరుగుతున్నాయి. దీనితో ప్రజలు వడగాడ్పులు, ఉక్కపోతతో అల్లాడుతున్నారు. గత నెలలో చెదురుమదురు అకాల వర్షాలు కురిసాయి. దీనితో వాతావరణం అంతమేర చల్లబడింది. ప్రజలు ఊరట చెందారు. ఇక ఈ ఏడాది వేసవి కాలం ముగిసిందని ప్రజలు భావించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఎండలు ప్రారంభమయ్యాయి .ఏప్రిల్ ,మే మాసాలలో ఏర్పడిన అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడి ఆందోళన చెందారు. రోహిణి కార్తెలో ఎండలు మెండుగా కాసి రోల్లు పగులుతాయని పెద్దలు భావిస్తుండగా, రోహిణి కార్తిలో అకాల వర్షాలు కురిసి వాతావరణం చల్లబడంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. ఇక వాతావరణం ఇలాగే కొనసాగితే వేసవికాలం



ముగిసిపోతుందని అన్ని వర్గాల ప్రజలు ఆశించారు. అయితే అందుకు భిన్నంగా గత మూడు రోజులుగా సాయంత్రం వేళల్లో ఆకాశం మేఘాలతో నిండి భారీ వర్షసూచన కలిగిస్తూ ప్రజలను ఊరిస్తున్నాయి. అయితే పగలు ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి .అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు .వేసవికాలం ముగిసింది కదా అని ప్రజలు కూలర్లను శుభ్రపరచి భద్రపరచుకున్నారు. ఏసీలకు కూడా విరామం ప్రకటించారు. అయితే పగటి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు మళ్లీ పెరుగుతున్నాయి. దీనితో రోహిణి కార్తి ప్రభావం ఏ మాత్రం తగ్గలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రుతుపవనాల ప్రభావం కనుచూపుమేరలో కనిపించడం లేదని ,పరిస్థితి ఇలాగే కొనసాగితే జూన్ మాసాంతం ఎండ తీవ్రత ఉండవచ్చని రైతులు సాధారణ ప్రజలు భావిస్తున్నారు. భారీ వర్షాలు కురిసి వాతావరణం పూర్తిగా చల్లబడాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 02**





గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోనని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేసారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని అధికారులను హెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ద పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు శ్రీధర్, కుమార్, జాన్సన్, డిప్యూటి కలెక్టర్ పార్ధసారది. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మౌనిక స్టూడియో 30వ వార్షికోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్







**కందుకూరు పెన్ పవర్, జూన్ 2**

పట్టణంలో పామూరు రోడ్డు నందు ఉన్న మౌనిక స్టూడియో, ఫ్లెక్స్ ప్రింటింగ్ 30 వ వార్షికోత్సవంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మౌనిక స్టూడియో పక్కనే ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు జరిగిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మౌనిక స్టూడియో లో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్టూడియో వారు ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేసి యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు ప్రజలందరి ఆదరాభిమానాలతో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఖాతాదారులకు మంచి సేవలందిస్తూ, వారి ఆదరాభిమానాలు చూరగొంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టూడియో యజమాని అశోక్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి నిర్వాహకులు మౌనిక స్టూడియో యజమాని ద్రోణాదుల అశోక్ ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి పుష్పగుచ్ఛం



అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు, ఉన్నం లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్, చల్లా నాగేశ్వరరావు, పోకూరి రాంబాబు, విపిజి సుకుమార్ గుప్తా, చక్కా కేశవ, తెలుగు మహిళలు కల్లూరు శైలజ, మన్నం శైలజ, అల్లం సుమతి, కంసాని మయూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 2**

చంద్రశేఖరపురం పట్టణంలో గల పాఠశాలలో గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులను పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకట్రామయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్, వ్యాసరచన, కథలు చదివించుట, చెప్పించుట ఆన్లైన్లో కథలను తెలియపరచుట వివిధ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆళ్ల భాస్కర్ రావు, ఎన్ వెంకట్రామయ్య లు మాట్లాడుతూ క్విజ్, ఇంగ్లీష్ గ్రామర్ ,వ్యాసరచన వివిధ పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల జ్ఞాపక శక్తి పెరగటంతో పాటు విద్యార్థులలో పట్టుదల సాధిస్తారని అన్నారు ఏదైనా ప్రశ్నకు జవాబు ఎలా ఇవ్వాలనే ఆలోచన వస్తుందన్నారు విద్యార్థులు చదవటంతో పాటు క్రమ సంఖ్యలో అక్షరాలు చక్కగా రాయడం నేర్చుకోవాలని చెప్పారు. కేవలం చదడం మాత్రమే కాకుండా చేతిరాత చక్కగా రాస్తే పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని ఏ టైంలో ఏమి చదవాలో కాగితంపై టైం టేబుల్ రాసుకొని చదవడం రాయడం నేర్చుకోవాలని తెలిపారు స్థానిక గ్రంథాలయంనకు వచ్చి ఇక్కడ అందుబాటులో ఉన్న అన్ని రకాల పుస్తకాలు చదువుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉత్సాహపరచుటకు డ్యాన్సు నిర్వహించారు అనంతరం యోగ పై అవగాహన కల్పించి యోగాసనములు శిక్షణ ఇచ్చారు వేసవి విజ్ఞాన తరగతులకు 22 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథ పాలకుడు ఆళ్ళ భాస్కర్ రావు తెలిపారు.

# ప్రకాశం సేవలు ప్రశంసనీయం

## తపాలా శాఖలో పదవి విరమణ చేసిన ప్రకాశం -పోస్టుమాస్టర్ శ్రీధర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

తపాలా శాఖలో మాతంగి ప్రకాశం సేవలు ప్రశంశనీయం అని గిద్దలూరు పోస్టుమాస్టర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం తపాలా శాఖలో చిరుద్యోగిగా చేరి మే 31న పదవీవిరమణ చేశారు. ఈ సందర్బంగా ప్రకాశంను పోస్టల్ ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో పోస్టుమాస్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మాతంగి ప్రకాశం ఉద్యోగంలో చేరిన నాటినుండి వినయ విధేయలతో తన విద్యుక్తధర్మాని నిర్వహించి పలువురు అధికారుల మన్ననలు పొందారని. పేర్కొన్నారు. ప్రకాశం మృదుభాషియని, ఏ పని అప్పగించిన విసుగులేకుండా పనిచేస్తాడన్నారు. ఏ ఉద్యోగి అయిన తన విద్యుక్తధర్మాని నిర్వర్తిస్తే సన్మానాలు వాటంతట అవే మనముంగిటికి వస్తాయన్నారు. ప్రతి ఉద్యోగి తన విద్యుక్తధర్మాని ఖచ్చితంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ తప్పని సరన్నారు. మాతంగి ప్రకాశం ఆయురారోగ్యాలతో సుఖంగాజీవనం గడపాలని, కోరారు. ప్రకాశం కు రిటైర్డ్ బెనిఫిట్స్ త్వరగా తెప్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మరో పోస్టుమాస్టర్ ఎస్ రంగస్వామిరెడ్డి, రవి, సోని, ప్రభాకర్ శీలం శివారెడ్డి తదితరులు పాల్గొని మాతంగి ప్రకాశంను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. పదవీవిరమణ చేసిన సన్మాన గ్రహీత ప్రకాశం మాట్లాడుతూ తనకు ఈఉద్యోగం ప్రసాధించిన నాటి అధికారులను జ్ఞాపకం చేసుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన 40 సంవత్సరాల ఉద్యోగ సమయంలో తనకు సహకరించిన అధికారులకు , తోటి ఉద్యోగుల కు ధన్యవాదాలు తెలిపారు.

# వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకులు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 2**

ఈనెల 4వ తేదీన మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు నాయకత్వంలో జరగబోవు వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని వైకాపా నాయకులు కార్యకర్తలు విజయవంతం అయ్యేవిధంగా గట్టి కృషి చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు సోమవారం నాడు ఆయన ప్రజల్లో మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి సర్కార్ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిగా వస్తున్న ఇంతవరకు హామీలను నెరవేర్చలేదని శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విమర్శించారు చంద్రబాబు కల్లబొల్లి మాటలను నమ్మి, అధికారం అప్పగించిన ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన చూసి బాధపడే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు వెన్నుపోటు నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గొలమారి చెన్నారెడ్డి, రామల వీడు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, బ్రహ్మ రెడ్డి, సయ్యద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఎవరైనా "డోంట్ కేర్"

## మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి స్పష్టం




**పొదిలి, పెన్‌పవర్ జూన్ 2**

విధి నిర్వహణలో తనకు అందరూ సమానులేనని, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయమని ఎవరు అడిగినా, అటువంటి వారి గురించి పట్టించుకోబోనని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి చెప్పారు సోమవారం నాడు ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ తనకు డ్యూటీ ఫస్ట్, మిగతాది ఏమైనాప్పటికీ నెక్స్ట్ అని స్పష్టం చేశారు పొదిలిలో ఆక్రమణల తొలగింపు విషయంలో తాను ఎవరి మాట వినేదే లేదని కమిషనర్ నారాయణరెడ్డి చెప్పారు తన గురించి ఎవరు ఏమి చెప్పుకున్నా, తాను పట్టించుకోనని, పొదిలి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా తాను విధులు నిర్వర్తిస్తానని ఆయన ఖరాఖండితంగా చెప్పారు ఏదైనా పని విషయంలో తన కార్యాలయపు సిబ్బంది లంచం అడిగితే, తానే ఏసీబీకి పట్టిస్తానని కమిషనర్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా, తనను నేరుగా వచ్చి కలిసి చెప్పుకోవాలని ఆయన సూచించారు, ప్రజలకు ఎప్పుడూ తాను అందుబాటులో ఉంటానని కమిషనర్ నారాయణరెడ్డి తెలియజేశారు.

# శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం హుండీలు లెక్కింపు

## ఆదాయం రూ. 8,69,938/- లక్షలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 2**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు సోమవారం భైరవకోన భైరవేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి వంశీకృష్ణ పర్యవేక్షణలో శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు సమక్షంలో స్వామివారి హుండీ లెక్కింపు దేవస్థానంలో లెక్కించారు తేదీ 28-3-25 నుండి 2-06-25 వరకు అనగా రెండు నెలల ఐదు రోజులకు గాను మెయిన్ హుండీల ద్వారా రూ.8,29,479/- లు, అన్నదానం హుండీల ద్వారా రూ.40,459/- లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు

## విలువలతో కూడిన విద్య నేర్పించాలి -అర్బన్ సీఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

కృషి ఉంటే మనుషులు మనుషులు ఋషులౌతారని ,ప్రతి పనికి కృషి ఉంటే ఏదైనా సాధించ వచ్చునన్నారు. నేడు పిల్లల కు విలువలతో కూడిన విద్యా అవసరమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారికి నేటినుంచి పెద్దలపట్ల గౌరవభావం, దేశ భక్తి, నాటిదేశనాయకుల స్పూర్తి వారిలో నింపాలన్నారు. గ్రంధాలయం శాఖ ఆధ్వర్యంలో నిత్యం ఉదయం 8: గంటల నుండి 11:గంటల వరకుజరుగు తున్న వేసవి విజ్ఞాన తరగతులను సోమవారంనాడు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానం కోసమేనన్నారు . చదువు వివేకాన్ని పెంపొందించేలా అందించేయా లన్నారు. చదువు తోపాటు మంచి క్రమశిక్షణను అలవర్చుకొని ముఖ్యంగా తల్లితండ్రులు గురవుల పట్ల వినయ విధేయతలతో ఒదిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారుగా తయారవుతారన్నారు విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని అనుకున్న ఆశయాలను ఆశలను సాధించిబావి తరాలవారికి స్ఫూర్తిగా నిలవాలని ఉద్భోధించ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్. ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలుగు ఉపాధ్యాయులు అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు యువ ప్రగతి పథంసంస్థ వ్యవస్థాపకులు ఎస్ డి ఫరూఖ్ నిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా యం.వెంకటేశ్వర నాయక్ బాధ్యతలు స్వీకరణ




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 2**

చంద్రశేఖరపురం ఎస్ఐగా యం వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు పొందాలి





**అర్ధవీడు , పెన్ పవర్ , జూన్ 2**

కౌలు రైతులు సిసిఆర్ సి కార్డులు పొందాలని తహశీల్దార్ నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన అర్ధవీడు తహశీల్దార్ కార్యాలయంలో పంట సాగుదారుల హక్కు పత్రంపై గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యు అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ నాగార్జున రెడ్డి , మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ పంట సాగు దారుల హక్కు చట్టం 2019 పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు తప్పని సరిగా సిసిఆర్ సి కార్డు పొందెలో చూడాలని ,అలాగే సిసిఆర్ సి కార్డ్ వలన కౌలు రైతుకు ప్రభుత్వం అందించే పంట ఋణాలు, పంటల భీమా పథకం , అన్నదాత సుఖీభవ పథకం, ఇన్ పుట్ సబ్సిడి పొందడానికి కౌలు రైతు తప్పని సరిగా సిసిఆర్ సి కార్డ్ కలిగి ఉండాలన్నారు. గ్రామ రెవిన్యూ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు సమన్వయంతో గ్రామలలో గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతు లను గుర్తించి వారి అప్లికేషన్లు కావల్సిన పత్రాలను సమర్పించి సిసిఆర్ సి కార్డ్ పొందేలా చూడాలని తెలిపారు. పంట సాగు హక్కుదారు చట్టం 2019 సెక్షన్ (3) (8) ప్రకారం నిర్దేశిత కాల పరిమితి 11 నెలలు మాత్రమే. 11 నెలల తరువాత భూ యజమాని మునుపటి పంట సాగుయజమానితో లేక వేరే వారితో సాగుదారు ఒప్పందం చేసుకోవలెను అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు , గ్రామ రెవిన్యు అధికారులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఉడుముల




**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 2**

సూపర్ సిక్స్ హామీలను అమలుచెయ్యలేని ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు.ముందుగా ఉడుముల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.అనంతరం ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్ను పోటు పొడిచిందని అన్నారు.ఈ నెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీయాలని ఉడుముల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణ,జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు,విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవ రెడ్డి పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో కూటమి నాయకుల కోలాహలం

### సందడిగా ఏఎంసీ ప్రమాణ స్వీకార ర్యాలీ
### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుపై పూలవర్షం కురిపించిన జనసైనికులు
### వేలాది కూటమి నాయకులతో చల్లపల్లి-కొడాలి భారీ ర్యాలీ
### ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకార సభకు తరలిరానున్న రాష్ట్ర మంత్రులు



**చల్లపల్లి, పెన్ పవర్ జూన్ 2**

ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార ర్యాలీ ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఆరు మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చల్లపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. యువత వేలాదిగా తరలివచ్చి కేరింతలు కొడుతూ పార్టీ పాటలకు చిందులు వేస్తూ హుషారుగా ముందుకుసాగారు. ర్యాలీపై జనసైనికులు పూలవర్షం కురిపించారు.

# తాళ్ళపల్లి గ్రామంలో రెండు పూరి గుడిసెలకు అగ్ని ప్రమాదం



**మాచర్ల జూన్ 02 ( పెన్ పవర్ న్యూస్ )**

మాచర్ల మండలం తాళ్ళపల్లి గ్రామం నందు శ్రీమతి శీలం నాగమణి భర్త అంజయ్య కులం చెంచు వయస్సు 27 మరియు శ్రీ తుపాకుల మణికంఠ తండ్రి ఏడుకొండలు, కులం చెంచు వయస్సు 23 అనువారికి చెందిన గుడిసెలు కరెంటు తీగలు పడటం వలన రెండు గుడిసెలు కాలిపోయినవి సంఘట స్థలానికి వెళ్ళి పరిశీలించి బాధితులకు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు వారి సహాకారంతో ఒక్కొక కుటంబానికి రు.5000/- ఆర్ధిక సహాయం చేయుటం జరిగినది దీనితో పాటుగా ఒక్కోరికి బియ్యం, పంచదార, వంట నునే మొదలగు నిత్యావసర సరుకులు అంద చేయటం జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీయుత తహాశీల్దారు, మాచర్ల వారైన బి.కిరణ్ కుమార్ వారు మరియు దేరంగుల కోటేశ్వరరావు, సర్పంచ్, మరియు రామి శెట్టి సైదారావు, పసుపులేటి రోహిత్, నడ్డి పెద్దిరాజు, తీర్ధాల నాసరయ్య, ఒట్టు సత్యనారాయణ, కోరెబోయిన రామారావు, చింతకాయల ఆంజనేయులు, ఉప్పలపాటి శ్రీను, కొర్రా మంగ్యా హాజరైనారు.

# గుంటూరు జిల్లా పరిషత్ లో పారదర్శకంగా ఉద్యోగుల బదిలీలు..

**జూన్ 02 పెన్ పవర్ గుంటూరు**

సాధారణ బదిలీలలో భాగంగా సోమవారం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బదిలీల ప్రక్రియలో భాగంగా ఉద్యోగులకు కౌన్సిలింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా పాల్గొని మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే బదిలీలను నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లా పరిషత్తు సీఈవో జ్యోతిబసు మాట్లాడుతూ ఒక ఊరిలో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహిస్తే అటువంటి వారికి తప్పనిసరిగా బదిలీలు ఉంటాయి అన్నారు. అదేవిధంగా ఎక్కడైనా ఖాళీలు ఉంటే ఆ ప్రాంతానికి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటామని చెప్పారు .బదిలీల్లో భాగంగా జిల్లా పరిషత్ పరిధిలో 91 మందికి స్థానచలనం కలిగింది.వీరిలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ 7, సీనియర్ అసిస్టెంట్లు 8, జూనియర్ అసిస్టెంట్లు 17 ,టైపిస్టులు 9 ,రికార్డ్ అసిస్టెంట్లు 8, ల్యాబ్ అసిస్టెంట్లు 2, ఆఫీస్ సబార్డినేట్లు 39 ,నైట్ వాచ్మెన్లు 1 బదిలీ అయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో కృష్ణ ,అకౌంట్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ ,ఏవో రాజరత్నం బాబు పాల్గొన్నారు.






# అర్చకుని పై దాడి అమానుషం

## తీవ్రంగా ఖండించిన పురోహిత సంఘం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 02**

పెడన పట్టణంలోని తోటమూల సెంటర్ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకుని పై దాడి అమానుషమని పెడన పురోహిత సంఘం తీవ్రంగా ఖండించంది.ఈ మేరకు ఎన్టీఆర్ కాలనీలో నివాసం గంజాల సాయి అనే యువకుడు తన అనుచరులతో ఆలయ కమిటీ సభ్యులపై దాడికి యత్నించాడని తెలిపారు. ఇటీవల హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద 29వ తేదీ గురువారం ప్రత్యేక హోమాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించి భారీ అన్న సమారాధన చేశారు. శనివారం అర్ధరాత్రి గంజాల సాయి అనే యువకుడు పూటుగా మద్యం సేవించి ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆంజనేయ స్వామి గుడి అర్చకులు ఇంటి మీదకు దాడికి ప్రయత్నించాడు. రాళ్లతో అర్చకుని ఇంటిపై తలుపుల మీద వేయడమే కాక అసభ్య పదజాలంతో అతని భార్యను తల్లిని కూతురిని దూషించాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే సమయానికి సాయి అక్కడి నుండి వెళ్ళిపోయాడన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న సాయి ఆలయ కమిటీ సభ్యులను అర్చకులను ఆదివారం ఉదయం ఆలయం వద్దకు వచ్చి సాయంత్రం లోపు మీరు వాపస్ తీసుకోకపోతే మీ సంగతి చూస్తానని బెదిరించారని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఒక ఆవు దూడను తీసుకువచ్చి ఆలయానికి అడ్డంగా కట్టేయడంతో ఆలయంలో ధూప దీప నైవేద్యాలు స్వామివారి దర్శించుకోవడానికి వచ్చిన మహిళా భక్తులు తిరిగి వెళ్ళిపోయారు. దీంతో వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. ఈ ఆలయం నిర్మించి సుమారు 25 సంవత్సరాలు గడుస్తున్న ఎన్నడు ఇటువంటి సంఘటన జరగలేదని అక్కడ ప్రజలు చెబుతున్నారు. మండల పరిధిలోని ఒక అమ్మవారి జాతర మహోత్సవాల్లో బందోబస్తు కి పోలీస్ సిబ్బంది వెళ్లడంతో స్టేషన్ లో ఉన్న ఒకే ఒక కానిస్టేబుల్ వండటం వల్లే అతనే ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ సాయి తన అనుచరులతో రగడ రగడ చేస్తూ చుట్టుపక్కల వాళ్ళ భయభ్రాంతులకు గురయ్యేలా ప్రవర్తిస్తూ ఉన్నాడని స్థానికులు వాపోయారు. దీంతో అతనిని వారించి స్టేషన్కు తరలించే ప్రయత్నంలో కానిస్టేబుల్ పై కూడా తిరగబడ్డారని స్థానికులు తెలిపారు. అంతేకాక అసభ్య పదజాలంతో కానిస్టేబుల్ పై సాయి అతని అనుచరులు విరుచుకుపడ్డారని అన్నారు. బందర్ రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ ఇరువురిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనుమానంతో సాయిని పరిశీలించగా అతని జేబులో కోడి కత్తి దొరకటం గమనార్హం. కోడి కత్తి ని జేబులో పెట్టుకుని ఇటువంటి పనులు చేస్తున్న అతనిపై సత్తపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు. ఇటువంటి వ్యక్తి పై రౌడీషీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సాయిని కస్టడీ కి తీసుకుంది దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్సై సత్యనారాయణ ను సిఐ ఆదేశించారు.

# ఎస్సీ ల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

### షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా..
### కే.ఎస్. జవహర్, చైర్మన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్..!





**గన్నవరం,పెన్ పవర్,జూన్, 02**

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయకమన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### అర్జీలను అందజేసిన 44 మంది ఫిర్యాదీదారులు
### అర్జీలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలి జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 2:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారులు వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్థి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబందించిన మోసాలు ఇతర పలు సమస్యల పై వచ్చిన 44 అర్జీల పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాది దారులు ఇచ్చిన అర్జీల పై తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారిక చైర్మన్ గా మదార్..! వైస్ చైర్మన్ గా సిద్ధమ్మ

**మాచర్ల: జూన్ 02 ( పెన్ పవర్ న్యూస్)**

మాచర్ల మున్సిపల్ పూర్తిస్థాయి అధికారిక చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలానే వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ యర్రాకుల సిద్ధమ్మ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికను గురజాల ఆర్డివో మురళీకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికకాబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లతో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పదవీ బాధ్యత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి పార్టీ నేతలు పెద్ద సంఖ్యలోవచ్చి .., మదార్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు.



**ఎమ్మెల్యే జూలకంటికి రుణపడి ఉంటాం...:** మదార్ సాహెబ్ ఎన్నికల హామీలో భాగంగా మైనార్టీ వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ.., మాచర్ల పట్టణానికి ఎంతో ఉన్నతమైన పదవిని అందించి.., మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి సదా రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న జూలకంటి ఆశయాలకు అనుగుణంగా అందరం కష్టపడి.., పార్టీకి, పదవులకు మంచి పేరు తీసుకొస్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్ అంటే వెన్నుపోటు.. ప్రజలను, కుటుంబాలను మోసగించిన నేత: ఎమ్మెల్యే గల్లా మాధవి



**స్టాఫ్ రిపోర్టర్ – పెన్ పవర్, గుంటూరు, జూన్ 02**

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజలతో పాటు తన కుటుంబ సభ్యులైన తల్లి, చెల్లిని కూడా వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి ఆరోపించారు. బాబాయ్ వివేకానందరెడ్డిని గొడ్డలితో హత్య చేసిన ఘాతుకుడు జగన్ అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల పేరుతో నవమోసాలు చేసి విద్యార్థులు, యువత, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని. ఇప్పుడు 'వెన్నుపోటు' వంటి కార్యక్రమాలతో మళ్లీ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని. ఎన్డీయే కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక ఈ డ్రామాలకి తెరలేపుతున్నారని అని గల్లా మాధవి విమర్శించారు. "ఇసుకను ఆపి భవన నిర్మాణ కార్మికులను, దళితులను, ముస్లింలను, పేదలను దారుణంగా ఇబ్బంది పెట్టిన ఘనత జగన్ రెడ్డిదే నని ఎద్దేవా చేశారు, రాష్ట్రం శాంతంగా ఉంచడం ఇష్టం లేక నిరసనల పేరుతో అలజడి సృష్టించాలని చూస్తున్నాడని. కానీ ప్రజలు ఎప్పుడు మోసపోరని, తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పారని" ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు.


# పెన్ పవర్

గుంటూరు। బాపట్ల। పల్నాడు


# రేషన్ మాఫియాకు చెక్ పెట్టాలి

## ప్రతి లబ్ధిదారుడికి రేషన్ అందాలి -మాజీ ఎమ్మెల్సీ,బిజెపి నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 2:**

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని రేషన్ మాఫియా విచ్చలవిడిగా నడుస్తుందని పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని పటేల్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ సభలో ఆయన ఘాటైన విమర్శలు చేశారు. బాపట్ల జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన బిజెపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను కూడా ఏర్పాటు చేస్తామని, జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండే దండమూడి బంగారు బాబును జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషనియమన్నారు. గత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహనాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిలుపుదల చేసి కూటమి ప్రభుత్వంలో షాపుల ద్వారానే రేషన్ బియ్యం ను నూతన కార్యక్రమాన్ని ఆయా నియోజకవర్గాలలో నాయకులు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారని అయితే రేషన్ బియ్యం పేద ప్రజలకు ఇవ్వకుండా డబ్బులు ఇస్తూ బియ్యాన్ని అడ్డదారిలో కొనుగోలు చేస్తూ మాఫియాని నడుపుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నామని తప్పులు జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటే పార్టీకి మనుగుడా కష్టమవుతుందని,మంచి జరుగుతున్నప్పుడు ఎలా ప్రచారం చేస్తామో తప్పు జరుగుతున్నప్పుడు తప్పును చూపించడంతోపాటు నివారించవలసిన అవసరం కూడా మనపై ఉందన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలకు బియ్యం అందిస్తుంటే ఆ బియ్యాన్ని కొందరు ఆయా నియోజకవర్గాల్లో,ఆయా మండలాలలో కార్డుదారులకు డబ్బులు చెల్లిస్తూ బియ్యాన్ని వారే కొనుగోలు చేసి అడ్డదారిలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని చెప్పారు.ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుంటే బిజెపి నాయకులు,కార్యకర్తలు అడ్డుకొని అధికారులకు పట్టించాలని తెలిపారు. బిజెపి బాపట్ల జిల్లా నూతన అధ్యక్షుడు బంగారు బాబు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని , ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఏవైనా పనులు జరగకపోతే బిజెపి నాయకులు కార్యకర్తలు సంబంధిత కార్యాలయాలకు వెళ్లి అధికారుల చేత పనులు చేయించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల వద్ద అధికారులు ఎవరైనా లంచాలు ఆశిస్తే సహించేది లేదని వివరించారు. రేషన్ మాఫియా పై బాపట్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని, షాపుల నిర్వహణ పై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ అక్రమ రేషన్ బియ్యం, రవాణాను నివారించాలని పేర్కొన్నారు. అనంతరం బాపట్ల జిల్లా ఆయా నియోజకవర్గాల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరిన కార్యకర్తలను సాధారణంగా ఆహ్వానించి పార్టీ కండవాలను కప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, జిల్లా అధ్యక్షులు కొండమూడి బంగారు బాబు, జోనల్ ఇంచార్జ్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్, మువ్వల వెంకటరమణ రావు, రేపాక మంగతాయారు, బ్రహ్మాండం బాల నారాయణ, సుగుణ గణేష్ బాబు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి, కొండారెడ్డి అనిల్, శ్రీనివాసరాజు, బాబు నాగేంద్ర,కొట్రా రామకృష్ణ,తోటకూర శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండుకు తగిన పంటలు సాగు చేయాలి

### కేవీకే సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 02**

రైతులు మార్కెట్లో డిమాండుకు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ఘంటశాల మండలం కొడాలిలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆచార్య నాగార్జున వ్యవసాయ యూనివర్సిటీ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం – ఘంటసాల ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోటిన్నర మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణ చేసేలా 700 జిల్లాల్లో రెండు వేల శాస్త్రీయ బృందాలతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్త రైతాంగానికి మేలు చేస్తుందన్నారు. వ్యవసాయంలో సాగు వ్యయం తగ్గించేందుకు ప్రభుత్వం యాంత్రికరణను విశేషంగా ప్రోత్సహిస్తూ రైతులకు యాభై శాతం రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. అధునాతనమైన డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెంచేందుకు అనుగుణంగా రైతు బృందాలకు ఎనభై శాతం రాయితీపై వ్యవసాయ డ్రోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ నేలలో భూసారాన్ని పెంచుకునేందుకు ఉచిత భూసార పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. దీనికి తోడు పచ్చిరొట్ట విత్తనాలు యాభై శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పంట సాగుదారు హక్కు పత్రాల జారీతో కౌలు రైతులకు సైతం అండగా నిలుస్తోందన్నారు.

ఘంటశాల మండలంలో 2024 జూన్ నుంచి నేటి వరకూ రైతులకు వివిధ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం రూ.120.08 కోట్లు లబ్ధి చేకూర్చినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్త రైతాంగానికి సేవలు చేసేందుకు ఘంటసాలలో అందుబాటులో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష నివేదికలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ చలపాటి రాణి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, మొవ్వ ఏడీఏ ఎస్.శ్యామల, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీసీ అధ్యక్షులు పరిశే చలపతిరావు, ఐసీఏఆర్ శాస్త్రవేత్త డాక్టర్ కళ్యాణ్ బాబు, ఉద్యానవన శాఖ అధికారిణి జే.కీర్తి, ఏవో కే.మురళీకృష్ణ, ఉయ్యూరు శాస్త్రవేత్త భాస్కర్, కేవీకే శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి



**పెన్ పవర్ జూన్ 2(చల్లపల్లి)**


స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. చల్లపల్లి హైవే వద్ద స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు సోమవారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో విక్కురి పాల్గొన్నారు. స్వచ్ఛ సైనికులతో కలిసి ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ చల్లపల్లిలోని జాతీయ ప్రధాన రహదారికి ఇరువైపులా గల ముళ్ళ కంపలు, చెత్తను తొలగిస్తూ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, భారతదేశ స్థాయిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం ప్రశంసలు అందుకోవడం సంతోషదాయక మన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి ల ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. ఎటువంటి ఆటంకాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ఎన్నో సంవత్సరాల నుంచి చల్లపల్లి పంచాయతీ పరిధిలో నిర్విరామంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డిఆర్.కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి, విక్కుర్తి శ్రీనివాస్ సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీహరి, ఎస్ పున్నయ్య చౌదరి, షేక్ బాజీ, చంటి హోటల్ ప్రసాద్ లతో పాటు స్వచ్ఛ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వరనీరాజనానికి పోటెత్తిన జనం..

### డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో మాచర్లలో కనీవినీ ఎరుగని రీతిలో సినిమా పాటల పోటీలు..

### ఆదివారం ఉదయం 10 గంటల నుండి సోమవారం తెల్లవారుజాము 3 గంటల వరకు నిర్విరామంగా కొనసాగిన కార్యక్రమం...

**మాచర్ల న్యూస్: జూన్ 02 ( పెన్ పవర్ న్యూస్ )**




గానగంధర్వుడుడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటీలకు జనం పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి జరిగిన ఎంపికకు జిల్లా స్థాయిలో ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు.ఈ ఎంపిక ప్రక్రియ ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఎంపికైన వారితో అనంతరం రెండు గంటల విరామం తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు కొనసాగాయి.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారంభించి కొనసాగించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో మొట్టమొదటిగా డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళా పరిషత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాటల పోటీల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి 10000వేల రూపాయలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను వి ఆనందరావు, తృతీయ బహుమతి 5000 రూపాయలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి 4000 రూపాయలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహుమతి 3000 రూపాయలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలుపొందారు. వారితో పాటుగా మరో 35 మంది గాయనీ గాయకులకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి,ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరపున జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేని విధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు. ఎప్పుడూ కక్షలు కార్పణ్యాలతో ఉండే పల్నాడు ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆనందింప చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్, గట్ల కోటిరెడ్డిలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిగొడుపు నరసరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఆయన పాటల పోటీలను తిలకించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండా రెడ్డిలు కూడ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్ వి ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, ఆక్స్ఫర్డ్ స్కూల్స్ మాజీ ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు తోపాటు పట్టణంలోని లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పోటీలకు హైదరాబాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వరరావు, గొట్టిపాటి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

పెన్ పవర్

# నివేశన స్థలాల కోసం నినదించిన నిరుపేదలు...

## సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.....

**పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇవ్వాలి....**

**సీపీఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు జెల్లి విల్సన్....**

**నిరుపేదలకు అండగా సీపీఐ.....**

**బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్....**

**అసలైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి....**

**బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు.....**





**చీరాల, పెన్ పవర్, జూన్ 02**

నివేశన స్థలాల కోసం నిరుపేదలు నినదించారు. సీపీఐ పిలుపు మేరకు చీరాల ఏఐటీయూసి కార్యాలయం నుండి చీరాల మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ.సభ్యులు. మాజీ ఎం ఎల్ సి జెల్లి విల్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుపేదల ఇంటి స్థలాలను పట్టణాల్లో అయితే రెండు సెంట్లు, పల్లెల్లో అయితే మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో విజయం సాధించారు అన్నారు. ఇప్పటికి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని, కానీ నిరుపేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదన్నారు. గడచిన పది సంవత్సరాల నుండి పేదలకు ప్రభుత్వాలు ఇండ్లను ఇవ్వలేదని గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో పట్టణాల్లో ఒక సెంటు, పల్లెల్లో ఒకటిన్నర సెంటు ఇస్తామంటే సీపీఐ వ్యతిరేకించింది అన్నారు. చిన్న కుటుంబాలకు కూడా ఆ స్థలం సరిపోదని ప్రస్తుత ప్రభుత్వం రెండు సెంట్లు పట్టణాల్లో, మూడు సెంట్లు పల్లెల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, పేద ప్రజలు ఆనందంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లని అన్నారు. వెంటనే పేద ప్రజలకు ఇంటి స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయాలని అన్నారు. బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ఇప్పటికే నివేశన స్థలాల కోసం సచివాలయంలోని అధికారులకు, దరఖాస్తులు సమర్పించినప్పటికి వాటిపై విచారణ జరపలేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అర్హులైన నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు నివేశన స్థలాల మంజూరు కోసం సీపీఐ అండగా ఉండి వారి తరపున పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ప్రస్తుత తరుణంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు అప్పనంగా భూములు అప్పచెబుతున్నారని, నిరుపేదలు వారికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ చీరాల మండలం వాడరేవు ప్రాంతంలో కొంతమందికి ఇండ్ల పట్టాలు ఇచ్చారని, వారెవరో, ఎక్కడివారో కూడా తెలియదని అన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో చిల్ల చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి మనుషులకు భూకేటాయింపులు జరుగుతున్నాయని, నిరుపేదల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. జీవనోపాధి వంకతో పెద్దలకు భూకేటా యింపులు కాకుండా నిరుపేదల ఇంటి కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సీపీఐ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. సీపీఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు మాట్లాడుతూ చీరాల మండలం లోని వాడరేవు, దేవాంగపురి, రామకృష్ణాపురం ఈపురుపాలెం. రామన్నపేట. గ్రామ పంచాయితీ లలో నివసిస్తున్న నిరుపేదలు ఇండ్ల స్థలంల కోసం అర్జీలు సమర్పించారన్నారు.వాటిలో అర్హులైన వారిని గుర్తించడం కోసం విచారణను సైతం జరప లేదన్నారు. అర్హులను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనాభా పెరుగుతున్నదని, నిరుపేదలు ఒక చిన్న ఇంట్లో పెరిగిన కుటుంబ సభ్యులతో కలిసి జీవించడం కష్ట మవుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. దళిత బహుజన పార్టీ జిలానీ ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం తహశీల్దార్ కె గోపీకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శ లు దేవతోటి నాగేశ్వరరావు, బాసి పైడయ్య చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, పున్నారావు, వాడరేవు 1. శాఖ కార్యదర్శి. పి నాగమణి వాడరేవు 2. శాఖ కార్యదర్శి సిరిపిల్లి జయమణి . చీరాల మండలం వాడరేవు నాయకులు. శాంతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి వాడరేవు గ్రామంలో నివశిస్తున్నాం. ఇంతవరకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్నా ఇంటి స్థలం మంజూరు చేయలేదు. అనర్హులకు ఇచ్చారు. నిరుపేదలకు కుటుంబాలను గుర్తించి.స్థలం మంజూరు చేయాలి కోరారు. వాడరేవు. అయోధ్య నగర్. జాంధ్రపేట. ఈపురుపాలెం. రామకృష్ణాపురం. తదితర పంచాయతీ నుంచి కార్మికులు ప్రజలు. మహిళలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనముగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, జూన్ 02:**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరములో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన మహోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనతో పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు కలుసుకొని బాల్యంలో చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు అభినందనలు తెలుపుకొని నాటి జ్ఞాపకాలు నేటి పరిస్థితులు ఒకరికొకరు చెప్పుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు పూర్వ విద్యార్థులు ఆనాడు విద్య బోధనలు నేర్పిన గురువులను వేదిక పైకి ఆహ్వానించారు తదుపరి గురువులు పూర్వ విద్యార్థులను వేదిక మీదికి ఆహ్వానించి పరిచయ కార్యక్రమం నిర్వహించారు అనంతరం విద్య బోధనలు నేర్పిన గురువులు చేతుల మీదుగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ మెమెంట్ ను అందుకొని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఎక్కడెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం మాకు ఆనందాన్నిచ్చిందని తెలిపారు అనంతరం గురువులకు పూర్వ విద్యార్థులు శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి మెమెంటోలు అందజేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యా బోధనలు నేర్పిన గురువులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అవగాహన సదస్సు



**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 02**

వేటపాలెం మండలం తాసిల్దార్ పి.పార్వతి ఆధ్వర్యంలో వీఆర్వోస్ కి సిసిఆర్సి పంట ధ్రువీకరణ పత్రాలు పైన అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పటివరకు మండలంలో 65 మంది కౌలుదారు రైతులు మాత్రమే సిసిఆర్సి కార్డు పొందడం జరిగింది.కనుక ప్రతి రైతు సోదరుడు విధిగా కౌలు ధ్రువీకరణ పత్రం పొందాలని అలాగే అగ్రికల్చర్ అసిస్టెంట్స్, రెవెన్యూ ఆఫీసర్స్ కలిసి గ్రామాల్లో కౌలు రైతులకు అవగాహన కల్పించాలని. కౌలు రైతులకు విధిగా కౌలు ధ్రువీకరణ పత్రం అందించాలని వ్యవసాయ అధికారి కోరడమైనది. అదేవిధంగా ఆధార్ మిస్ మ్యాచ్ ఉన్నటువంటి ప్రతి రైతుని రెవిన్యూ రికార్డ్స్ నందు అప్డేట్ చేయడం వలన అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు అర్హత సాధిస్తారు కనుక ప్రతి వీఆర్వో వెబ్ ల్యాండ్ డేటాని ఆధార్తో లింక్ చేయాలని వ్యవసాయ అధికారి కోరడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, ఏవో కాశీ విశ్వనాథ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ జూన్ నెల 5 నుండి ప్రారంభం కానున్న బీచ్ ఫెస్టివల్ ఉత్సవాలు...



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 02**

ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న మసుల ఉత్సవాలకు అన్ని విధాల సహకారం అందించాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులను కోరారు. ఆదివారం సాయంత్రం మంత్రివర్యులు రహదారులు భవనాల అతిథి గృహంలో మసుల ఉత్సవాల ఏర్పాట్లపై చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు మంగినపూడి బీచ్ లో మసుల ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. మచిలీపట్నం చరిత్ర సంస్కృతి ప్రతిబింబించే విధంగా మసులా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రముఖులు విచ్చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కయ కింగ్, కెనోయింగు జల క్రీడలు, బీచ్ కబడి , బీచ్ వాలీబాల్ వంటి జాతీయ రాష్ట్రీయ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు మచిలీపట్నంకు వస్తున్నారన్నారు. అంతేకాకుండా పలు ప్రాంతాల నుండి పర్యాటకులు కూడా పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ విధంగా వస్తున్న పలువురు ప్రముఖులు, పర్యాటకులు, క్రీడాకారులతో మచిలీపట్నంలో వివిధ రకాల వ్యాపారాలు ముమ్మరంగా సాగనున్నాయన్నారు. వారికి మచి లీపట్నంలో మంచి వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించేందుకు హోటల్ యజమానులు, వివిధ రకాల వ్యాపారస్తులు అందరూ మచిలీపట్నం గొప్ప చరిత్ర, సంస్కృతి పేరు నిలబడేలా వంతు సహకారం అందించాలన్నారు. మచిలీపట్నం ఖ్యాతి నలు దిశల వ్యాప్తి చెందేలా అందరూ తోడ్పడాలన్నారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిం చేందుకు అధికారుల కమిటీలతో పాటు ప్రైవేటు యాజమాన్యాలతో రాజకీయాలకు అతీతంగా కూడా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కోనేరు సెంటర్, కోర్టు సెంటర్, లక్ష్మి టాకీస్ సెంటర్ జడ్పీ సెంటర్ వంటి ముఖ్యమైన కూడళ్లలో మసుల ఉత్సవాలకు సంబంధించిన హోర్డింగులను, స్వాగత తోరణాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దారు హరినాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోరపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు కుంచె దుర్గాప్రసాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెలిగట్ల ప్రసాద్‌కు మాతృవియోగం

**పరామర్శించిన - ఎమ్మెల్యే కాగిత.!**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 02:**

పెడన పట్టణ 13 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెల్లి కట్ల ప్రసాద్ తల్లి వెలికట్ల కమల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆమె భౌతికయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇటీవల పట్టణంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బట్ట. కోటేశ్వరరావు (21వ వార్డు )పరసా. పెద్దారెడ్డి (19వ వార్డు )మట్టా. నాగరాజు (20వ వార్డు ) ఇటీవల ప్రమాదానికి గురైన పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్ ని పరామర్శించారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య,వాసా. సాంబశివరావు, కమ్మగంటి. వెంకటేశ్వరరావు, యర్రా. నాగరాజు ( రాజా)పరసా. జితేంద్ర, బెజవాడ నాగరాజు, రిబ్బా. పవన్, సులేమాన్ దాదా, మేడక. కిషోర్ తదితరులు పరామర్శించారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 02**

వేటపాలెం మండలంలోని నాగార్పమ్మ దేవాలయం సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం సోమవారం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతదేహం గురించి ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.



# జగన్ చేయాల్సింది పశ్చాత్తాప, ప్రాయశ్చిత్త, సంతాప దినాలు

**గత ఏడాది జూన్ 4న ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? - ప్రత్తిపాటి.**

**తండ్రికి వెన్నుపోటు.. బాబాయ్ కి గొడ్డలిపోటు.. తన కోడికత్తి గాటు..గులకరాయి గీటు.. ఇవే జగన్ రాజకీయాలు - ప్రత్తిపాటి**

**జగన్ మాజీ ముఖ్యమంత్రిలా కాకుండా మాజీ ఖైదీలానే ఆలోచిస్తున్నాడు: ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 02:**

చిలకలూరిపేట: 4వ తేదీన జగన్ ఎందుకు వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చాడో చెప్పాలి. తనను, తన పార్టీని దారుణంగా ఓడించి, 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? ప్రజాస్వామ్యంలో ప్రజల్ని గౌరవించని, వారి అభిప్రాయాలు.. ఆలోచనలకు విలువ ఇవ్వని ఏకైక రాజకీయ నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. నిర్మాణాత్మక సూచనలు, వివరణాత్మక చర్యలతో రాష్ట్రాభివృద్ధికి సహకరిద్దాం.. పాలకపక్షానికి మంచి సూచనలు, సలహాలు ఇద్దామనే కనీస ఆలోచన కూడా జగన్ కు లేకపోవడం విచారకరం. వ్యక్తిగత అజెండా... స్వప్రయోజనాలే లక్ష్యంగా జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడానికి పాకులాడుతున్నాడు. కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు కన్నతల్లి.. చెల్లి సంతోషాన్ని జీర్ణించుకోలేని జగన్.. ప్రజల ఆనందాన్ని సహిస్తాడా? జగన్ ఏ విషయంలోనూ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచన చేయడం లేదు.. చర్లపల్లి జైల్లోని మాజీ ఖైదీలానే ఆలోచిస్తున్నాడు.

**తండ్రికి వెన్నుపోటు.. బాబాయ్ కి గొడ్డలిపోటు.. కోడికత్తి గాటు..గులకరాయి గీటు.. ఇవే జగన్ రాజకీయాలు**

జగన్ చేయాల్సింది వెన్నుపోటు దినం కాదు... పశ్చాత్తాప..ప్రాయశ్చిత్త... సంతాప దినాలు. తన దుర్మార్గపాలనతో సర్వం కోల్పోయిన ప్రజలకు క్షమాపణ చెబుతూ ఒక ఏడాది ప్రాయశ్చిత్త దినాలు చేయాలి. తన ధనదాహానికి, దోపిడీకి బలైన లక్షల కుటుంబాలకు సంఘీభావంగా మరో ఏడాది పశ్చాత్తాప దినాలు పాటించాలి. తన కల్తీ మద్యానికి, నిర్లక్ష్యపాలనకు అన్యాయంగా బలైనవారి ఆత్మశాంతికోసం ఇంకో సంవత్సరం సంతాప దినాలు చేపట్టాలి. చేసిన తప్పులు,మోసాలు ఒప్పుకొంటూ, మూడేళ్లపాటు ప్రజల్లో తిరిగి, 2029 ఎన్నికల నాటికి ప్రజలను ప్రాధేయపడితే జగన్ పాపాల్లో కొన్నైనా పరిహారమవుతాయి. కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు. పదవి కోసం తండ్రికి వెన్నుపోటు... ఎన్నికల్లో గెలుపుకోసం బాబాయ్ కి గొడ్డలిపోటు... సానుభూతి కోసం తనకు తాను చేయించుకున్న కోడికత్తి గాటు.. గులకరాయిగీటు ఇవే జగన్ రాజకీయానికి మూలస్తంభాలు. అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# గిద్దలూరు పెద్ద పోస్టాపీసులో పేరుకే జనరేటర్

## గత కొన్నేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని వైనం

## పట్టించుకోని అధికారులు -ఇబ్బందుల్లో ఖాతాదారులు







**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 2**

గిద్దలూరు పెద్ద పొస్తపీసులో పేరుకే త్రీ ఫేస్ జనరేటర్ ఉంది .కానీ గతారెండేళ్ళుగా మూలనపడింది. మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చి ఖాతా దారులకు సముచిత సేవలందిచాలన్న ఆలోచన ఆశాఖ అధికారులకు రాకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పేరుకే కేంద్రప్రభుత్వ శాఖ. తపాలా శాఖ ఉన్నతాధికారులు వార్షిక తనికీలకు వస్తారు కానీ జనరేటరు విషయమే పట్టించుకోరు. ఇక్కడే డివిజనల్ అధికారికుడా ఉంటాడు కానీ ప్రయోజనం శూన్యం. గిద్దలూరు లో తరచు విద్యుత్ సరఫరాల అంతరాయం ఏర్పడుతుంది. గంటల తరబడి కరెంటు రాదు , దాంతో పోస్టాపీసు లో కంప్యూటర్లన్నీ ఆగిపోతాయి. దీంతో లావాదేవిలన్ని నిలిచి పోతాయి. కనీసం రిగిస్తారపోస్టును బుక్ చేసే అవకాశం ఉండదు. దీంతో పోస్టాపీసు సేవలుబంద్ కావటంతో ఖాతాదారులు పనిపాటలు మానుకొని గంటల తరబడి వేచివుండాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. కార్యాలయంలో సిబ్బంది కరెంటు పోయింది , కరెంటు వస్తేనే ననీచెపుతారు తప్ప మార్గం లేదు పడిగాపులు గాయటమే ఖాతా దారుల వంతైయింది. పోస్టాఫీసుల్లో ఆకర్షనీయమైన పథకాలున్నాయని, క్రిందిస్తాయి చురుద్యోగులను వేధించి టార్గెట్లు పెట్టి ముక్కుపిండి ఖాతాలను ,ఖాతాదారుల ను చేర్పిస్తారేగాని, మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో తపాలశాఖ పూర్తి విపలమోదుతోంది. గతంలో ఈ సబ్ డివిజన్ లోని యడవల్లి, ముండ్లపాడు, కోమరోలు, రాజుపాలెం రాచర్ల, గిద్దలూరు వెస్ట్, గిద్దలూరు బజార్, పోస్టాఫీసుల్లో వచ్చే నగదు ఎక్సెస్ ను గిద్దలూరు పెద్ద పోస్టాఫీసుకు పంపేవారు. లైబెల్ట్ ను చూసుకొని పెద్దపోస్టాఫీస్ వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేసేవారు, మరునాడు లైబీల్టి ప్రకారం ఇండెంట్ పెట్టిన ఆఫీసులకు పంపేవారు. అయితే ప్రస్తుతం అదనపు నగదును బ్యాంక్ లో జమచేస్తారేగాని , నగదు అవసరమైన ప్పుడు నగదు డ్రా చేసేవీలులేదు, గతంలో మార్కాపుర్ హెడ్ పోస్టాఫీస్ క్రెడిట్ లెటర్ ఇచ్చేది ప్రస్తుతం అవిధాననికి స్వస్తి పలికి నగదు అవసరమైనప్పుడల్లా మార్కాపుర్ వెళ్లి తెచ్చుకొని విత్ డ్రా ఖాతా దారులకు చెల్లించాల్సి వస్తుంది , మార్కాపురం ఈ ఆఫీస్ గుమాస్తా వెళ్లాలంటే 2 గంటలు, అక్కడ నగదు తీసుకునేందుకు గంట మార్కాపుర్ నుండి తిరిగి రావటాని మరో 2 గంటలు, మొత్తం మీద పెద్దమొత్తంలో నగదు డ్రాచేయాలంటే ఇంత సమయం ఖాతా దారుడు వేచివుండాల్సిన దుస్థితి. ఇక గ్రామాల్లో సబ్ ఆఫీసు వారు మరి ఇబ్బందులు, లేదా మరుసటిరోజు పేమెంట్ ఇస్తామంటారు. మార్కాపుర్ వెళ్లి నగదు తెచ్చేటప్పుడు జరగరానిది జరిగితే ఎవరు భాద్యత వహించాలి . దీనికి ఉన్నతాధికారుల వద్ద సమాధానం ఉండదు. ఇప్పటికి అయినా గిద్దలూరు పెద్దపోస్టాఫీస్ లో జనరేటర్ మరమ్మత్తులు చేయించాలని, మార్కాపురం హెచ్డీపోస్టాఫీస్ నుంచి క్రెడిట్ ఇచ్చి గిద్దలూరు బ్యాంక్ లో గతంలో మాదిరిగా పోస్టుమాస్టర్ నగదు డ్రాచేసేవిధంగా చేసి ప్రజలకు వేచివుండాల్సిన దుస్థితిని తప్పించాలని ఖాతాదారులు , ప్రజలు కోరుతున్నారు.

## రైతులు కౌలు కార్డులు పొందాలి

### ఎఓ ప్రసన్న రంగలక్ష్మి



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 2**

కొనకనమిట్ల మండలంలో కౌలు భూములను సాగు చేస్తున్న రైతులు కౌలు కార్డులు పొందాలని తహసీల్దార్ సురేష్ అన్నారు.మండల కేంద్రమైన రైతు సేవా కేంద్రం నందు సోమవారం వ్యవసాయ శాఖ అధికారులకు,వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు.ఈ సంవత్సరానికి గాను 1093 సిసిఆర్సి కార్డులు మండలంలో జారి చెయ్యాలని అర్హులైన కౌలు రైతులకు కార్డులు అందించాలని సూచించారు.కౌలు కార్డు కాల పరిమితి 11 నెలలు కలిగి ఉంటుందని,కౌలు దారులకు భూమిపై ఎటువంటి హక్కులు ఉండవని తెలిపారు.అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ...కౌలు కార్డుల ద్వారా విత్తనాలను మరియు సూక్ష్మపోషకాలు రాయితీపై పొందవచ్చని,కౌలు రైతులు పంట నమోదు,పంట నష్టం మరియు పంట కొనుగోలు చేసేటప్పుడు సిసిఆర్సి కార్డు వినియోగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు,గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఆవిష్కరణ

## వెన్నుపోటు ప్రభుత్వంపై నిరసన చేస్తాం

**పెద్ద దోర్నాల పెనపవర్ జూన్ 2**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు కానీ అబద్దపు మోసపురితహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ తీరుపై, జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటిస్తూ నిరసన తెలుపుదామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక శివ సదన్ వెన్నుపోటు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన యర్రగొండపాలెంలో జరగబోవు వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో మండ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చినా హామీలను గాలికి వదిలేసి, ఏదో సాధించినట్లు మహానాడు నిర్వహించి గొప్పలు చెప్పుకుంటున్నారని,ఇది సిగ్గచేటైనా కార్యక్రమమని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై ప్రజలకు తెలిసేలా నిరసన తెలిపేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్ ఉప సర్పంచి దూదేకుల రసూల్. సచివాలయం మాజీ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి. మండల ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య యూత్ నాయకులు గోలమారు శేఖర్ రెడ్డి. చిట్యాల వెంకటేశ్వర రెడ్డి.వైసిపి నాయకులు. షేక్ షరీఫ్. నెమలయ్య. పిచ్చి రాజు. సోషల్ మీడియా సభ్యులు వెన్న బ్రహ్మానంద రెడ్డి. జి లక్ష్మిరెడ్డి. నాగయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ విజేతలకు అభినందనలు

## ప్రిన్సిపాల్ రితీష్ టి నాయర్. డైరెక్టర్.మాలకొండ రెడ్డి.



**పెన్ పవర్, కంభం జూన్ 2**

కంభంఆల్ఫా హై స్కూల్ కి గర్వకారణంగా మా పూర్వ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్డ్ 2025 లో సాధించిన అద్భుత విజయాలను ఆనందంగా ఉందన్నారు. ఎం. రవిచంద్ర -ఆల్ ఇండియా 8వ ర్యాంక్. బి.ఎ. ఆగస్టిన్ -ఆల్ ఇండియా 3282వ ర్యాంక్. ఎస్. ఇంద్రసేనారెడ్డి - ఆల్ ఇండియా 3292వ ర్యాంక్. జె. నరేంద్ర - ఆల్ ఇండియా 5941వ ర్యాంక్ సాధించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అసాధారణ విజయం విద్యార్థుల కృషి సంకల్పం మరియు విద్యా నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. స్కూల్ డైరెక్టర్ మాలకొండరెడ్డి మరియు ప్రిన్సిపాల్ రీతీష్ టి. నాయర్ విజేతలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చూపిన కృషి పట్టుదల మరియు ఆత్మవిశ్వాసం ఆల్ఫా స్కూల్ కి గర్వకారణం అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విజయానికి ఆల్ఫా హై స్కూల్ నిర్వహించిన ప్రత్యేకమైన అడ్వాన్స్ ఐఐటి స్పార్క్ ప్రోగ్రాం మరియు ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రోగ్రాం లను ప్రధాన కారణాలుగా భావించారు. ఈ ప్రోగ్రామ్స్ వారిలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలపై అవగాహన పెంచడమే కాకుండా బలమైన కాన్సెప్ట్ క్లారిటీ మరియు అనలిటికల్ థింకింగ్‌ను అభివృద్ధి చేశాయి అని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులకు చిన్న వయసులోనే లక్ష్యంపై దృష్టి నిలిపే తర్ఫీదు లభించింది, దీన్నే వారు తమ విజయానికి ఆధారంగా పేర్కొన్నారు ప్రిన్సిపాల్ రీతీష్ టి. నాయర్ అభినందించడం జరిగింది. ఈ విజయం మా ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల అంకితభావం మరియు వారి కుటుంబాల మద్దతును ప్రతిబింబిస్తోంది. 4 ర్యాంకర్లను చూస్తే, ప్రామాణికమైన మార్గదర్శనం మరియు గట్టి ప్రాథమిక బేస్ ఎలా ప్రభావాన్ని చూపుతాయో అర్థమవుతుంది. వారందరికీ భవిష్యత్తులో విజయం కావాలని కోరుకుంటున్నాము.విజేతలందరికి, వారి కుటుంబాలకు మరియు ఆల్ఫా హై స్కూల్ కమ్యూనిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## అడ్వాన్స్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్‌లో నలుగురికి జాతీయ ర్యాంకులు







**కందుకూరు పెన్ పవర్, జూన్ 2**

సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ – 2025 పరీక్ష ఫలితాలలో జాతీయ స్థాయిలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచారు అని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. అత్యుత్తమంగా పి.అశోక్ (1276), షేక్ జబీర్ సుల్తాన్ (2218), ఎ.విష్ణుప్రియ (2274),బి.హర్షిత (5765) లు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విలువలతో కూడిన విద్య ను అందించేందుకు ఎల్లపుడూ కృషి చేస్తామని,అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ ఇస్తూ ఐఐటీలో సీట్లు సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను,కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు,తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తోపూరి నరసింహాం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 2**

లింగసముద్రం మండలం జంపాలవారిపాలెం గ్రామంలో రెండు రోజులు క్రితం తోపూరి నరసింహం హత్యకు గురికాగా, ఆయన కుమారుడు రమేష్ ఇతర కుటుంబ సభ్యులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం పరామర్శించారు. హత్యకు సంబంధించి, కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు నాగేశ్వరరావు సూచించారు.

## చట్ట పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్





**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 02**

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(మీ కోసం) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమంలో 79 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్,ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రూ. 5 లక్షల ప్రమాద భీమా ఆర్థిక సహాయం అందజేత



కావలి పెన్ పవర్- జూన్ 2

కావలి పట్టణం ముసునూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉప్పు గోపాల్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రమాద భీమా రూ. 5 లక్షలను గోపాల్ సతీమణి రమాదేవి కి పంపడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వచ్చిన లేఖలను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం వలన గోపాల్ కుటుంబానికి ప్రమాద భీమా రూ. 5 లక్షలు రావడం జరిగిందని, ఆ కుటుంబం ఆత్మ స్థైర్యంతో నిలబడేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# మొదలైన రేషన్ షాపుల రద్దీలో పాల్గొనిన అధికారులు, టిడిపి నాయకులు.

### ఐదు సంవత్సరాల తర్వాత రేషన్ షాపు వద్దకు కదిలిన కార్డుదారులు.



కారంపూడి, జూన్ 02, (పెన్ పవర్ న్యూస్ )

ప్రభుత్వ ఆదేశాలతో కారంపూడి మండలంలో రేషన్ డీలర్ల షాపుల వద్ద మొదలైన బియ్యం పంపిణీ కార్యక్రమంలో కారంపూడి పట్టణంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు నాయక్, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, మస్తాన్ జానీల చేతుల మీదుగా రేషన్ షాపులో బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కటికల బాలకృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ షాప్ లను రద్దుచేసి, రేషన్ పంపిణీ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామంటూ ప్రగాల్భాలు పలికి, పనికిమాలిన, పనికిరాని, వాహనాలను ప్రవేశపెట్టి బియ్యం అక్రమ రవాణాల ద్వారా గత ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యేలు పేదల నోటికాడి తిండిని లాక్కొని అక్రమ రవాణా చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించారని ఎన్నో విమర్శలు ఉన్నాయని అన్నారు. మన కూటమి ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వయంగా దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల బియ్యం పట్టుకొని కేసులు పెట్టిన వారికి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. పంపిణీ వాహనాల యజమానులు బియ్యం పంపిణీ సరిగా చేయక కార్డుదారులను బెదిరించి బియ్యం వారే అమ్ముకుంటున్నట్లుగా అభియోగాలు ఉన్నందున కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దు చేసి మరలా డీలర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఈ డీలర్ల వ్యవస్థ ద్వారా కొంతవరకు అడ్డుకట్ట వేయవచ్చనే ఆలోచనతో బియ్యం పంపిణీ వాహనాలు వ్యవస్థను రద్దుచేసి, డీలర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య,పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు మస్తాన్ జానీ, బొలినేడు శ్రీనివాసరావు, చప్పిడి రాము, మునుగోటి సత్యం, పలిశెట్టి రాఘవ, గమిడి పూర్ణయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చెయ్యండి

బిట్రగుంట పెన్ పవర్ జూన్ 2

వైయస్సార్సీపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోగోలు మండల వైయస్సార్సీపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పేర్కొన్నారు. సోమవారం బోగోలు మండలం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కావలి ఇన్చార్జ్ ,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 4వ తారీఖున కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ నివాసంలో ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీను, ఎంపీటీసీ ఏకే సుందర్ రాజ్ , సీనియర్ నాయకులు పత్రి అంకులయ్య, రమణయ్య, మల్లారెడ్డి, తోటపల్లి సాగర్,; ,పాపయ్య, కళ్యాణ్, సాల్మన్ రాజ్, , మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్, యువత నాయకులు వరుణ్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల వద్దనే రేషన్ సరుకులు సరఫరా చేయాలి

### ఆర్డీఓ కి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు.



కావలి పెన్ పవర్ - జూన్ 2

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకులు ఈ నెల నుండి షాపుల వద్దనే తీసుకోవాలని చెప్పడం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ వంశీకృష్ణ కి అర్జీని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ సరుకులు ఇళ్ల వద్దనే లబ్ధిదారులకు పంపిణీ చేసేవారని ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని మార్పు చేస్తూ రేషన్ సరుకులు రేషన్ షాపులు వద్దనే తీసుకోవాలని చెబుతున్నదని ఈ విధానం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే అన్నారు. రేషన్ షాపుల నుండి సరుకులు తెచ్చుకునే పేదలు పనులు మానుకొని రేషన్ షాపుకి రావాల్సి ఉందని షాపులు వద్ద పడి కాపులు కాయాల్సి ఉందని ఎప్పటికో సరుకులు తీసుకొని పోవాల్సి ఉందని అంతే కాకుండా సర్వర్లు పనిచేయని సందర్భంలో రెండు రోజులు కూడా పడుతుందని ఇది ప్రజలకు చాలా ఇబ్బందికరమని అన్నారు. ప్రజలకు అనుకూలమైన విధానాలు మార్చి ఇబ్బందికరమైన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయమని తెలిపారు. గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన రేషన్ సరుకుల్లో అవినీతి జరిగింది కాబట్టి నిర్మూలించేందుకు ఈ విధానం తీసుకొచ్చామని ప్రభుత్వం చెబుతుందని అవినీతి జరగకుండా అరికట్టేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అవి చేయకుండా అవినీతి నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా ఆ సాకు చూపి ప్రజలను ఇబ్బందులు పెట్టడం మంచి పద్ధతి కాదని అలాగే ఎం డి యు లను పునరుద్ధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచన చేసి గతంలో లాగానే సరుకులను ఇళ్ల దగ్గర సరఫరా చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. అలా జరగని ఎడల ప్రజలను సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.తిరుపాలు, పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్, బి. కృష్ణయ్య ,నాయకులు బి రమణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి

### తాహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు




కావలి పెన్ పవర్- జూన్ 2

సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు నగర ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. సంపద సృష్టించి ఆ సంపద ప్రజలకు పంచుతామని చంద్రబాబు నాయుడు వాగ్దానం ఇవ్వడం జరిగిందని కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న చెప్పిన వాగ్దానం ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. తల్లికి వందనం ,ప్రతి మహిళకు నెలకు 1500 ,ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీస్, ఇంతవరకు అమలు కాలేదు అన్నారు. రైతు సుఖీభ కింద 20,000 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటీ అమలు కాలేదు అన్నారు. అర్హులై ఇల్లు లేని పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు నగర ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలం కూటమి ప్రభుత్వం ఇచ్చినా వాగ్దానం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమనికి సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, పి నరసింహారావు, పి బోసు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంవత్సర కాల పురోగతి పై ప్రజెంటేషన్

### నిరంతరం ప్రజా సేవలోనే ఉన్నాను ఎమ్మెల్యే.



కావలి పెన్ పవర్- జూన్ 2

కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల కష్టాలను తొలగించడానికి నిరంతరం ప్రజా సేవలోనే ఉన్నానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించి జూన్ 4వ తేదీకి ఏడాది పూర్తవుతుందని తెలిపారు. గతంలోని విధ్వంసాల నుండి అభివృద్ధి వైపుకు పయనిస్తున్నామని, ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో సంవత్సర కాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించామని తెలిపారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పై, అలాగే గత ఐదు సంవత్సరాల కాలంలో కావలి మున్సిపాలిటీకి జరిగినటువంటి విధ్వంసం మీద మంగళవారం ఉదయం 10.30 గంటలకు దొడ్ల మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం నందు ప్రెసెంటేషన్ ఇస్తున్నామని తెలిపారు. పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, మీడియా వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వాస్తవాలను ప్రజలందరికీ తెలియజేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధి అంటే జవాబుదారితనం అని, మీరు వేసిన ఓటుకి ఫలితంగా ఈ ప్రాంత అభివృద్ధికి నేను కృషి చేయాలని, అందుకే గతంలో ఏం జరిగింది? ఇప్పుడు ఏం జరుగుతుంది? అనేది ప్రజల ముంగిట పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గం మనదని, ఈ నియోజకవర్గాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కాబట్టి, అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. సుహృద్భావ వాతావరణంలో మనందరం మన భవిష్యత్తుకు ప్రణాళికలు నిర్ణయించుకుందామని అన్నారు.

# డ్యూయల్ మెజర్, (ఎ బి సి) తో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాట

### వి ఎస్ యూ వైస్ ఛాన్లర్.

వెంకటాచలం, (పెన్ పవర్) జూన్ 02

మండల కేంద్రం కాకుటూరు లోని విక్రమ సింహాపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ మరియు భాగమైన డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ మరియు లా కళాశాలల ప్రిన్సిపాళ్లతో విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సమీకరణ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు ముఖ్యఅతిధిగా విచేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ...... నూతన విద్యా విధానాన్ని (2020) అనుసరించి సింగిల్ మెజర్ ప్రోగ్రాములను డ్యూయల్ మెజర్ ప్రోగ్రాములుగా మార్చడం ద్వారా విద్యార్థులకు రెండు విభిన్న రంగాల్లో నైపుణ్యం పొందే అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఇది విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. అదేవిధంగా, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసీ) వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుండి పొందిన క్రెడిట్లను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో నిల్వ చేసుకోవచ్చని, ఇది విద్యార్థుల చదువులో అనుకూలత మరియు నైపుణ్యాల పెంపుకి సహాయకమని ఆయన పేర్కొన్నారు. ఇంకా, "యోగాంధ్ర 2025" కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచిస్తూ, విద్యార్థుల వివరాలను సమగ్రంగా నమోదు చేసి, డేటాను డిజిటల్ ఫార్మాట్‌లో సమీకరించడం చాలా ముఖ్యమని, దీనిలో అనుబంధ కళాశాలలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పలు ఇతర అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ అంశాలపై కూడా చర్చ జరిగింది. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ..,..విశ్వవిద్యాలయం ప్రవేశపెడుతున్న రీస్ట్రక్చర్డ్ విద్యా విధానాల అమలులో అనుబంధ కళాశాలల పాత్ర కీలకం. ప్రతి కళాశాల ఈ మార్పులను విజయవంతంగా అమలు చేయడంలో చురుకుగా పాల్గొనాలి. డ్యూయల్ మెజర్ ప్రోగ్రాములు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్, మరియు యోగాంధ్ర 2025 నమోదు ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది," అని ఆమె అన్నారు.

**అంతేకాక, డీన్ – కాలేజియేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (సి డి సి) డాక్టర్ ఎం. హుస్సేనయ్య మాట్లాడుతూ.....**

"నూతన విద్యా విధానం అమలులో కళాశాలలకు నిర్దిష్ట కార్యాచరణ రూపకల్పన అవసరం. విద్యార్థులకు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించే విధంగా డిజైన్ చేయబడిన కోర్సులు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే, అకడమిక్ ప్రమాణాలపై నిరంతర నిఘా కొనసాగించాలి అని తెలిపారు. పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్. మధుమతి మాట్లాడుతూ...విద్యార్థుల పరిక్షల నిర్వహణలో నూతన సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టడం ఎంతో అవసరం. దీని ద్వారా పరిక్షల పారదర్శకత పెరిగి, మోసాలు తగ్గిపోతాయి. అలాగే, పరిక్షల సకాలంలో నిర్వహణ కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను మరింతగా ఉపయోగించాలి. ఇది విద్యార్థులకు కూడా సౌకర్యాన్ని కలిగిస్తుంది," అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ యూ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి హెచ్ విజయ,యన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, డైరెక్టర్ డాక్టర్ యం హనుమారెడ్డి మరియు అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొనారు.







# మీ కోసం దరఖాస్తుల స్వీకరణ.

ఎంపీడీవో శ్రీనివాసరావు.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2:** చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం లో ప్రతి సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "మీకోసం" కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లబ్ధిదారులు దరఖాస్తు సమర్పించినట్లు చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన నిర్వహించుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారని అన్నారు. ఇందులో మండలంలోని తాజంగి గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని దరఖాస్తులు వచ్చే అన్నారు. రెవెన్యూ శాఖకుసంబంధించిన దరఖాస్తులు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




## కార్యకర్తల క్షేమమే జనసేన పార్టీకి ప్రథమ ప్రాధాన్యత: ఎంఎల్సీ నాగబాబు

- ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుడి కుటుంబానికి రూ.5 లక్షల భీమా చెక్కు అందజేత







**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/ చింతపల్లి,పెన్ పవర్,జూన్ 2:**జనసేన పార్టీ ఎం.ఎల్.సి మరియు రాష్ట్ర కార్యదర్శి నాగబాబు కొణిదెల సోమవారం చింతపల్లి మండలానికి చెందిన మృతి చెందిన జనసైనికుడు కంచర్ల హరికృష్ణ కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద భీమా చెక్కును మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అందజేశారు.

వివరాల్లోకి వెళితే, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ గత ఏడాది తీర్థయాత్ర సందర్భంగా విజయవాడ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన జనసేన పార్టీకి క్రియాశీలక సభ్యునిగా ఉన్నారు. పార్టీ అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తల భద్రతపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా, ప్రతి క్రియాశీలక సభ్యునికి రూ.500 ప్రీమియంతో రూ.5 లక్షల ప్రమాద భీమా అందించే విధానం అమలులో ఉంది. ఈ సందర్భంగా మాట్లాడిన నాగబాబు

"పార్టీ కోసం జీవితం అర్పించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడం జనసేన బాధ్యత. పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఈ భీమా విధానం దేశంలోనే కార్యకర్తలపై అత్యంత శ్రద్ధ చూపే మానవతావాద నాయకుని నిదర్శనం," అని పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ మరియు పాడేరు ఇన్‌ఛార్జి డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచీ కార్యకర్తల సంక్షేమం కోసం జనసేన తీసుకుంటున్న చర్యలు మరే పార్టీలోనూ కనిపించవు. మారుమూల గ్రామాల కార్యకర్తలకూ ఈ భరోసా చేకూరడం అభినందనీయం," అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్, చింతపల్లి మండల ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు గాజుల శ్రీను, హరికృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ప్రవర్తన తో ఎలా జీవించాలో నేర్పిస్తుంది

- సేవ్ చారిటబుల్ ట్రస్ట్





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2:-** చింతపల్లి మండలం కొలపరి గ్రామం ఐ ఎం ఎస్ టి చర్చిలో 50 మంది వాలింటర్స్ తో సేవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం అశోక్ కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి చంటిబాబు ప్రాజెక్ట్ మేనేజర్ కే జాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవి కిరణ్ సమావేశమయ్యారు,

ఈ సందర్భంగా చిల్డ్రన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఉద్దేశం ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ప్రతిరోజు సాయంత్రం గంట సమయం విలువలతో కూడిన విద్యను అందిస్తారు తద్వారా పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందుతుందని బాల్యంలోనే సరైన పెంపకం లేకపోవడం వలన వారు పెద్ద ఎదిగాక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బాల్యం నుండే పిల్లలకు మంచి ప్రవర్తన మంచి ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించినట్లయితే రాబోయే భావితరాలకు సమాజ సేవకు ఉపయోగపడతారని ఎలాంటి మతలకు సంబంధం లేకుండా ఉన్నతమైన విలువలు కలిగిన సమాజం కొరకు సేవ్ చారిటబుల్ ట్రస్ట్ నేర్పించేవిద్య మంచి ప్రవర్తన తో ఎలా జీవించాలో నేర్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## గోవుల యజమానులు నిర్లక్ష్యం వలన వాహనదారులు పైలోకాలకు







- జాతీయ రహదారులపై గోవులు రాత్రులు త్రిష్ట
- చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 2 :-** చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న నేషనల్ హైవేపై మరియు చింతపల్లి పట్టణంలో గోవుల యజమానులు వాటి నుండి పాలను తీసుకొని మా పని అయిపోయింది అన్నట్టుగా వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం వలన అవి రోడ్లపై చెత్తను తింటూ రాత్రివేళల్లో నడిరోడ్ల మీద నిద్రిస్తున్నాయి,

ప్రస్తుతం నిర్మిస్తున్న నేషనల్ హైవే రోడ్లపై వాహనాలతో అత్యంత వేగంగా వాహనదారులు ప్రయాణిస్తున్నారు గోవులు రోడ్లపై నిద్రించడం వలన ప్రయాణికులు ప్రమాదానికి గురవుతున్నారు, జరుగుతున్న ప్రమాదాల వల్ల అటు మూగజీవుల ఇటు మనుషుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. విశాఖపట్నం నుండి సీలేరు మీదుగా భద్రాచలం బస్సులు నిత్యం రద్దీగా తిరుగుతుంటాయి అటువంటి సమయాల్లో రోడ్లపై నిద్రిస్తున్న గోవులను తప్పించిబోయి ప్రమాదానికి గురైనట్లయితే ప్రయాణికులకు ప్రాణహాని కలుగుతుంది అలాగే ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి కూడా ప్రాణహాని కలుగుతుంది , కావున యజమానులు మూగజీవుల మరియు మనుషుల ప్రాణాల విలువను తెలుసుకుని తమ తమ ఇళ్ల వద్ద వారి గోవులను కట్టగలరని తెలియజేయడమయినది, అట్లు కానీ ఎడల వాటిని గోశాలలకు తరలించి వాటి యజమానులకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీని బలపరుచుటకు ఆసక్తితో ముందుకు రండి.

కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకులు చిన్నారావు. పిలుపు.



**గుమ్మలక్ష్మీపురం.జూన్ 02 పెన్ పవర్.** దేశ సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని బలపరచండి. సర్వసత్తాక ప్రభుత్వం ఏర్పాటుకు దోహపడండి . అంటూ ప్రజల మధ్యకు వెళ్ళనున్నట్లు. కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అడ్డాకులు చిన్నారావు. తెలిపారు ఈ సందర్భంగా సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ.ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ పెద్దల ఆదేశాలనుసార మేరకు ఇటీవల అహ్మదాబాద్( గుజరాత్) లో ఏఐసీసీ విస్తృత సమావేశంలో గైకొన ప్రణాళిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ లో సైతం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకుల సూచనలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అడుగులు వేస్తుందని. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కొరకు నియోజకవర్గంలో. మండలం. గ్రామాలు బూతు స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు. ఆయన పేర్కొన్నారు. కాగా ఈ మేరకు బావసరూప్యంగల వ్యక్తులకు. ఇతరత్రా పార్టీ నుంచి విచ్చేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని. భవిష్యత్తులో ప్రాధాన్యత క్రమంలో పార్టీలోనూ. రానున్న స్థానిక సమస్త ఎన్నికలోను పోటీ చేయుటకు అవకాశం ఇస్తున్నట్టు ఆయన వివరించారు.ఇదే అదునుగా భావించి. మాతో కలిసి పని చేయుటకు ఆసక్తితో ముందుకు రావలసిందిగా అడ్డాకులు చిన్నారావు పిలుపునిచ్చారు.

## పదో తరగతి విద్యార్థులకు మంత్రి లోకేష్ క్షమాపణలు చెప్పాలి

**తాడేపల్లి: .జూన్ 02 పెన్ పవర్.** పదో తరగతి పేపర్ వేల్యూయేషన్ లో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసమర్థత కారణంగా రాష్ట్రంలో విద్యాశాఖ నిర్వీర్యమైందని మండిపడ్డారు. విద్యార్థులకు కీలకమైన పదోతరగతి పరీక్షల్లో మూల్యాంకనంలో చోటుచేసుకున్న దారుణాలకు మంత్రి లోకేష్ బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పదోతరగతి జవాబుపత్రాల రీవెరిఫికేషన్ పూర్తయ్యే వరకు ట్రిపుల్ ఐటీ ప్రవేశాలను నిలుపుదల చేసి, ప్రతిభగల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

### ఇంకా ఆయనేమన్నారంటే...

పదో తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల్లో చాలా ఆందోళన మొదలైంది. ఆరు సబ్జెక్టుల్లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు, ఒక సబ్జెక్టులో మాత్రం దారుణంగా 15, 20 మార్కులతో ఫెయిలైపోయారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు రీవెరిఫికేషన్, రీవేల్యూయేషన్‌కి దరఖాస్తు చేసుకున్నారు. అందులో 66,363 మంది దరఖాస్తులు చేసుకోగా, 11 వేల పేపర్లలో ఫలితాలు తారుమారయ్యాయి. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం యర్రగుంట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన గంగిరెడ్డి మోక్షిత అనే విద్యార్థిని సాంఘిక శాస్త్రంలో 21 మార్కులతో ఫెయిలైనట్లు ఫలితాలొచ్చాయి. రీవెరిఫికేషన్ తర్వాత ఆ బాలిక 84 మార్కులతో పాసైంది. బాపట్ల జిల్లా కొల్లూరు ఉన్నత పాఠశాలలో చదివిన తేజస్వినికి అన్ని సబ్జెక్టుల్లోనూ 90కిపైగా మార్కులొచ్చాయి. సాంఘిక శాస్త్రంలో మాత్రం 23 మార్కులతో ఫెయిలైనట్లు ఫలితాలొచ్చాయి. రీవెరిఫికేషన్‌లో మాత్రం 96 మార్కులొచ్చాయి. కర్నూలు జిల్లాలోని సంగాల ఉన్నత పాఠశాలలో చదివిన ప్రేమ వర్ష అనే విద్యార్థినికి సోషల్ స్టడీస్‌లో 77 మార్కులొచ్చాయి. రీవెరికేషన్‌కి దరఖాస్తు చేసుకుంటే 93 మార్కులొచ్చాయి. అన్ని సబ్జెక్టుల్లో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు, నిర్లక్ష్యంగా చేసిన మూల్యాంకనం ద్వారా తీవ్రంగా నష్టపోయారు.

### ఇంటర్ మూల్యాంకనంలోనూ నిర్లక్ష్యమే

కేవలం పదో తరగతి పరీక్షలు మాత్రమే కాదు, ఇంటర్మీడియట్ పరీక్షల్లో సైతం ఇదే జరిగింది. విజయవాడకి చెందిన దండే రాజేశ్వరికి 530 మార్కులకు 430 మార్కులే వచ్చాయి. అన్ని సబ్జెక్టుల్లో 90 శాతం మార్కులొస్తే, ఇంగ్లిష్‌లో మాత్రం కేవలం 5 మార్కులే రావడంతో ఆ విద్యార్థి షాక్ కు గురై రీవెరిఫికేషన్ చేయించుకుంటే 95 మార్కులొచ్చాయి. మరీ ఇంత ఘోరమా? కాకినాడకి చెందిన పరిమళశ్రీ అనే విద్యార్థినికి గణితం ఫస్ట్ పేపర్ రీవెరిఫికేషన్‌లో మంచి మార్కులు సాధించింది. కొన్ని ప్రశ్నలకు మార్కులే వేయకుండా వదిలేస్తే రీవెరిఫికేషన్ కి దరఖాస్తు చేసుకుని మంచి ఫలితం సాధించింది. ఇవన్నీ వైయస్ఆర్‌సీపీ సొంతంగా చెప్పే లెక్కలు కావు. ఇవన్నీ వాస్తవాలు, టీడీపీ అనుకూల పత్రిక ఈనాడులో కూడా వచ్చిన వార్తలే. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేదని సున్నిత మనసుతో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్న ఈరోజుల్లో, ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా తప్పు. రికార్డుల కోసం ప్రభుత్వం పాకులాడి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంది. రాబోయే ఎంసెట్ ఫలితాల్లో ఇంకెన్ని ఘోరాలు చూడాల్సి ఉంటుందోనని ఆందోళన విద్యార్థుల్లో మొదలైంది.

### లోకేష్ క్షమాపణలు చెప్పాలి

పేపర్ మూల్యాంకనం కోసం గతంలో మూడు వారాల సమయం తీసుకుంటే వారం రోజుల్లోనే రికార్డు స్థాయిలో మూల్యాంకనం పూర్తి చేశామని గొప్పలు చెప్పుకోవడానికే ప్రభుత్వం పాకులాడింది. రికార్డుల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టారు. కనీసం టీచర్ల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించకుండా వారిపై భారం మోపింది. మూల్యాంకనంలో కనీసం జాగ్రత్తలు పాటించకపోవడం వల్లనే ఈ సమస్యలు తలెత్తాయి. వారి గొప్పల కోసం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. దీనికి మంత్రి లోకేష్, సీఎం చంద్రబాబులలో ఎవరు బాధ్యత తీసుకుంటారు? మంత్రి నారా లోకేష్ దీనికి బాధ్యత వహించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి. సకల శాఖల మంత్రిగా మారి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడానికి పెట్టిన శ్రద్దలో పదో వంతైనా విద్యావ్యవస్థ మీద పెట్టుంటే ఈ తప్పులు జరిగేవి కావు.

## 3 సంవత్సరాల నుండి బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అంతరాయం

- పట్టించుకోని బిఎస్ఎన్ఎల్ అధికారులు
- ఎర్రబొమ్మలు సర్పంచ్ పండయ్య.





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2 :** చింతపల్లిమండలం లో రోలంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవర్ ద్వారా సెల్ సేవలను సెల్ వినియోగదారులకు అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎర్రబొమ్మలు సర్పంచ్ లోతా పండయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ

మండలంలోని ఎర్రబొమ్మలు పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవర్లను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా పంచాయతీలోని సాడిక, పారికలు పెద్దూరు, రోలంగి, సీతారాంపురం కొండ వంచుల, తప్పలమామిడి, జెర్రగెడ్డ తదితర గ్రామాలలో బి ఎస్ ఎన్ ఎల్ టవర్ లు ఏర్పాటు చేశారన్నారు. అయితే టవర్ లు ఏర్పాటు చేసి మూడేళ్లు కావస్తున్నా బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ద్వారా సెల్ సంకేతాలు మాత్రం అందుబాటులో లేవన్నారు. దీంతో బి ఎస్ ఎస్ ఎల్ రీఛార్జ్ చేయించుకున్నప్పటికీ, ఉపయోగ పడటం లేదన్నారు. సెల్ సంకేతాలు లేకపోవడంతో పంచాయతీ కార్యాలయం (సచివాలయం ద్వారా) ద్వారా అందవలసిన సేవలను పంచాయతీ పరిధిలోని సెల్ వినియోగదారులు పొందలేక పోతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈసారి %ూాజ% పరీక్షల ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.

తేలిన లోపాలు %-% విధాన పరమైన వైఫల్యాలు

**రీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు:**

టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.

ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్చిడి.

మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.

ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు - వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది. విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న %ూాజ% పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# ఏపీలో బంగారం గనులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ది


**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్... పది రోజుల్లో విస్తరణ...

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టునుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే. పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు. ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కళ్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కళ్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద పవన్ కళ్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూదన్నది ఆయన ఆలోచనగా ఉంది.



# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు, జూన్ 2, పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు. గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు



**నిండు కుండలా ప్రాజెక్టులు**

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో%ూ%కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా%ూ% మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో%ూ% కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం%ూ%. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా%ూ%ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో%ూ% నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో%ూ%. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది. మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే . 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో నిల్ ఉండగా ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ సంచలన నిర్ణయం.. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్!

- ఆస్ట్రేలియాకు రెండు వన్డే ప్రపంచకప్‌లు అందించడంలో మ్యాక్సీ కీలక పాత్ర
- వన్డేల్లో 149 మ్యాచ్‌లలో 3,990 పరుగులు, 77 వికెట్లు పడగొట్టిన ఆల్‌రౌండర్
- శారీరక ఇబ్బందులు, యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- వచ్చే ఏడాది భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ పై దృష్టిసారించనున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటింగ్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను గెలవడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఆస్ట్రేలియా రెండు సార్లు వన్డే ప్రపంచకప్ (2015, 2023) గెలవడంలో మాక్స్‌వెల్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. 36 ఏళ్ల మాక్స్‌వెల్ ఆగస్టు 2012లో తన వన్డే అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో మొత్తం 149 వన్డే మ్యాచ్‌లు ఆడి 126.7 స్ట్రైక్ రేట్‌తో 3,990 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 23 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే తన ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తోనూ ఆకట్టుకున్న మాక్స్‌వెల్... 5.46 ఎకానమీ రేటుతో 77 వికెట్లు పడగొట్టాడు. మాక్స్‌వెల్ తన రిటైర్మెంట్‌పై మాట్లాడుతూ... "కెరీర్ ప్రారంభంలో అనుకోకుండా, చాలా త్వరగా నాకు జట్టులో చోటు దక్కింది. ఆస్ట్రేలియా తరఫున కొన్ని మ్యాచ్‌లు ఆడగలిగినందుకే గర్వపడ్డాను. అప్పుడు అదే గొప్ప విషయంగా భావించాను. ఆ తర్వాత ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. జట్టు నుంచి తొలగించబడటం, మళ్లీ వెనక్కి రావడం, కొన్ని ప్రపంచకప్‌లలో ఆడటం, గొప్ప జట్లలో భాగం కావడం జరిగాయి" అని తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నాడు. 2023 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. తీవ్రమైన కండరాల నొప్పితో బాధపడుతూనే, 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆస్ట్రేలియాను ఆదుకున్నాడు. 128 బంతుల్లో అజేయంగా 201 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. వన్డే క్రికెట్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం, దానికి తోడు కాలి గాయం కూడా తన ప్రదర్శనపై ప్రభావం చూపుతోందని మాక్స్‌వెల్ వివరించాడు. 2027 ప్రపంచకప్ వరకు తాను ఆడలేనని భావించినట్లు తెలిపాడు. "నా శరీరం స్పందిస్తున్న తీరు చూస్తుంటే జట్టును నిరాశపరుస్తున్నట్లు అనిపించింది. దీనిపై జార్జ్ బెయిలీతో సుదీర్ఘంగా చర్చించాను. భవిష్యత్తు ప్రణాళికలపై ఆయన అభిప్రాయం అడిగాను" అని మాక్స్‌వెల్ 'ఫైనల్ వర్డ్ పాడ్‌కాస్ట్'లో చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ... "2027 ప్రపంచకప్ గురించి మేం మాట్లాడుకున్నాం. 'ఆ టోర్నీ వరకు నేను ఆడగలనని అనుకోవడం లేదు. నా స్థానంలో కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, వారిని ఆ స్థానానికి సిద్ధం చేయాల్సిన సమయం ఇది' అని ఆయనతో చెప్పాను. ఆ స్థానంలో కుదురుకోవడానికి వారికి తగినంత సమయం దొరుకుతుందని ఆశిస్తున్నా. నేను ఇంకా ఆడగలనని భావిస్తున్నంత కాలం నా స్థానాన్ని వదులుకోకూడదని ఎప్పుడూ అనుకునేవాడిని. కేవలం కొన్ని సిరీస్‌ల కోసం స్వార్థపూరితంగా జట్టులో కొనసాగాలని అనుకోలేదు" అని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ మాట్లాడుతూ... "వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత డైనమిక్ ఆటగాళ్లలో మాక్స్‌వెల్ ఒకడు. రెండు వన్డే ప్రపంచకప్ విజయాల్లో ఆయనది కీలక పాత్ర. ఆయన సహజ ప్రతిభ, నైపుణ్యం అసాధారణమైనవి. ఫీల్డింగ్‌లో ఆయన చురుకుదనం, బౌలింగ్‌లో అద్భుతమైన సామర్థ్యం జట్టుకు బాగా ఉపయోగపడ్డాయి.

# ఓ వైపు కోపం.. మరోవైపు బాధ: ఓటమి తర్వాత తల పట్టుకొని తీవ్ర నిరాశలో నీతా అంబానీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్ కు పంజాబ్ కింగ్స్ బిగ్ షాక్ ఇచ్చింది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో పంజాబ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై మొదట బ్యాటింగ్ చేసి 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్యం 204 పరుగులు కావడంతో విజయంపై ముంబై ధీమాగా ఉంది. ఆ జట్టు ఓనర్ నీతా అంబానీ జట్టు గెలుస్తుందని చాలా కాన్ఫిడెంట్ గా కనిపించింది. ఊహించినట్టుగానే పంజాబ్ ఇన్నింగ్స్ నెమ్మదిగా ప్రారంభమైంది. ఛేజింగ్ లో ప్రభ్ సిమ్రాన్ సింగ్ 6 పరుగులకే ఔట్ కావడంతో పంజాబ్ ఆశలు సన్నగిల్లాయి. అయితే జోష్ ఇంగ్లిస్ బుమ్రా ఓవర్లో 20 పరుగులు బాదడంతో స్కోర్ వేగం అమాంతం దూసుకెళ్లింది. ఇంగ్లిష్ ఔటైన తర్వాత వధేరా, అయ్యర్ పంజాబ్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ దశలో హార్దిక్ పాండ్య వేసిన బంతిని వధేరా ఫైన్ లెగ్ లో ఆడాడు. టైమింగ్ కుదరకపోవడంతో బౌండరీ దగ్గర ఉన్న బోల్ట్ దగ్గరకు క్యాచ్ వెళ్ళింది. అయితే బోల్ట్ క్యాచ్ మిస్ చేయడంతో వధేరా బతికిపోయాడు. ఈ దశలో నీతా అంబానీ చూపించిన రియాక్షన్స్ వైరల్ అవుతున్నాయి. 60 ఏళ్ల అంబానీ తల వెనక్కి వంచి, కళ్ళు మూసుకుని, నుదిటిపై చేయి వేసుకుని కనిపించింది. మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె షాక్ లో ఉంచి బయటకు రాలేకపోయింది. అంతేకాదు మ్యాచ్ చేజారుతున్న సమయంలో కోపంతో రగిలిపోయింది. ఛేజింగ్ సమయంలో నీతా అంబానీ ఇచ్చిన రియాక్షన్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఖచ్చితంగా గెలుస్తుందన్న మ్యాచ్ లో ఓడిపోవడంతో ఆమె తీవ్ర నిరాశతో కృంగిపోయింది. గుజరాత్ తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గెలిచిన తర్వాత ఆరేళ్ళు చూపిస్తూ ఆరోసారి టైటిల్ కొడుతున్నామని సంకేతాలు ఇచ్చిన ఆమెకు పంజాబ్ కోలుకోలేని దెబ్బ కొట్టింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆదివారం జరిగిన క్వాలిఫయర్%-%2లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడిన ముంబై 20 ఓవర్లలో 203/6 స్కోరు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 19 ఓవర్లలో 207/5 స్కోరు చేసి గెలిచింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (41 బాల్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) దుమ్మురేపడంతో.. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ రెండోసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది.

# నేడు ఐపీఎల్ 2025 మెగా ఫైనల్.. రిజర్వ్ డే కూడా రద్దయితే విజేత ఎవరంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 తుది సమరానికి చేరుకుంది. రెండు నెలలకు పైగా అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ మంగళవారం (జూన్ 3) తో ఎండ్ కార్డు పడుతుంది. ఈ సీజన్ లో అత్యద్భుతంగా ఆడిన పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోనున్నారు. ఎవరు గెలిచినా వారికి ఇదే తొలి ఐపీఎల్ టైటిల్. దీంతో ఈ సారి రెండు జట్లు ఎలాగైనా ఐపీఎల్ టైటిల్ కొట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో పంజాబ్ ను చిత్తు చేసి ఆర్సీబీ ఫైనల్ చేరుకుంది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై ఘన విజయం సాధించి పంజాబ్ కింగ్స్ ఫైనల్లో అడుగుపెట్టింది.

**ఫైనల్ మ్యాచ్ కు రిజర్వ్ డే:**

ఐపీఎల్ 2025 ఫైనల్ కు రిజర్వ్ డే ఉంది. వర్షం కారణంగా జూన్ 3 న మ్యాచ్ జరగడం సాధ్యం కాకపోతే బుధవారం (జూన్ 4) మ్యాచ్ ను నిర్వహిస్తారు. రిజర్వ్ డే (జూన్ 4) కూడా వర్షం కారణంగా రద్దయితే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఈ సీజన్ లో పంజాబ్ 19 పాయింట్లతో టేబుల్ టాపర్ గా ఉంది. మరోవైపు 19 పాయింట్లతో ఆర్సీబీ రెండో స్థానంలో నిలిచింది. నెట్ రన్ రేట్ పంజాబ్ కు మెరుగ్గా ఉండడంతో పంజాబ్ కు అగ్రస్థానం దక్కింది. జూన్ 4 న మ్యాచ్ జరిపేందుకు 12 గంటల వరకు ఎదురు చూస్తారు. వర్షం తగ్గితే 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ నిర్వహిస్తారు. 1:00 గంటలకు వర్షం తగ్గితే విజేత కోసం సూపర్ ఓవర్ నిర్వహిస్తారు.


**ఫైనల్ కు వర్షం ముప్పు లేదు**

ఐపీఎల్ 2025 ఫైనల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆదివారం (జూన్ 1) అహ్మదాబాద్ లో అడుగుపెట్టింది. మూడు గంటల పాటు ప్రాక్టీస్ చేసినట్టు సమాచారం. ఇక పంజాబ్ ప్రస్తుతం అహ్మదాబాద్ లోనే ఉంది. క్వాలిఫయర్ 2 కు వర్షం పడడంతో ఫైనల్ కు వర్షం పడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అయితే వాతావరణ సమాచార ప్రకారం ఫైనల్ జరిగే రోజు మ్యాచ్ కు ఎలాంటి వర్షం ముప్పు లేనట్టు తెలుస్తుంది.

# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!

యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిషు?తో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది. యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు. మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే. లూజర్ ఫేమ్ అభిలాష్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీని నిర్మించనున్నారు.

## హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది





## కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వ క నివాళి



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com